


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 20-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 191 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# జీసస్ జీవితం మహోత్యాగానికి గుర్తు

- జీసస్.. మానవాళికి ఒక సందేశం
- వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



హైదరాబాద్ : కరుణామయుడైన ఏసు ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రైడే రోజు, ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.. ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జీసస్ మహోత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని తెలిపారు. మానవాళి

తరువాయి 2లో..

## వేసవి కాలం చల్లటి కబురు

### రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వాన



హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన పడుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, కందికట్కూర్, ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో వడగండ్ల వర్షం కురిసింది. అదేవిధంగా కరీంనగర్ పట్టణంలో, సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, నర్సన్నపేట, కోహెడ మండలంలో భారీ వర్షం కురిసింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో ఉరుములతో కూడిన వర్షం పడింది. తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి, మాదాపురం, ముల్కలపల్లిలో తీవ్ర వడగండ్ల వాన పడింది.

## అసెంబ్లీ ఎన్నికల్లో

# పోటీచేస్తా

### రజనీ అభిమానులకు శుభవార్త



చెన్నై: కొత్త పార్టీ ఎప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ శుభవార్త చెప్పారు. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా పోటీకి సిద్ధమని ప్రకటించారు. ఉప ఎన్నికల ఫలితాల తర్వాత మెజారిటీ లేక అన్నాడీఎంకే ప్రభుత్వం పడిపోతే.. ఆ తర్వాత జరిగే శాసనసభ సమరంలో బరిలోకి దిగుతారా అన్న మీడియా ప్రతినిధుల ప్రశ్నకు రజనీ

తరువాయి 2లో..

## విశాఖలో డ్రగ్స్ కలకలం...

గోవా నుంచి డ్రగ్స్ దిగుమతి
మత్తులో జోగుతున్న యువత
పోలీసుల అదుపులో యువకులు



విశాఖ సిటీ: సాగర నగరం యువత మత్తుకు చిత్తవుతున్నారు. పార్టీల పేరుతో లేట్ నైట్‌లు.. వీకెండ్ల పేరుతో లాంగ్ ట్రిప్పులు వేస్తూ తప్పుదోవ పడుతున్నారు. మూడు రోజుల క్రితం విశాఖలో జరిగిన ఓ పార్టీద్వారా ఈ మత్తు బాగోతం వెలుగు చూసింది. కొంతమంది యువకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో మరిన్ని వాస్తవాలు వెలుగుచూస్తున్నాయి.

తరువాయి 2లో..



## ఒకే వేదికపై ఉత్తర దక్షిణ ధృవాలు

### పాతికేళ్ల వైరాన్ని పక్కకు పెట్టి..

### ములాయం, మాయావతి కలిసిన దృశ్యం

లఖ్‌నవూ: దాదాపు పాతికేళ్ల పాటు ఉన్న వైరాన్ని పక్కకు పెట్టి ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రులు ములాయం సింగ్ యాదవ్, మాయావతి శుక్రవారం ఒకే వేదికపై దర్శనమిచ్చారు. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడకముందు వరకు ములాయంకు చెందిన

తరువాయి 2లో..

## ఫ్లీట్ రివ్యూలో విదేశీ నౌకలు

వార్త 8వ పేజీలో..

# టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

### కర్ణాటక ఎన్నికల ప్రచారానికి బాబు



కర్నూలు: తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధీమాగా చెప్పారు. కర్ణాటక ఎన్నికల ప్రచారానికి వెళ్లెముందు ఆయన కర్నూలు, కడప నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా నేతలు మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు జగన్ గత ఎన్నికల్లో కూడా వైసీపీ గెలుస్తుందని ప్రచారం చేశారని.. ఓడిపోయే

తరువాయి 2లో..

## అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



హైదరాబాద్: హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. శుక్రవారం గౌలిగూడ రామ్‌మందిర్ నుంచి ప్రారంభమైన శోభాయాత్ర తాడ్‌బండ్ ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగింది. ప్రస్తుతం శోభాయాత్ర ఆర్టీసీ క్రాస్ రోడ్డు వరకు చేరుకుంది. శోభాయాత్రలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తం 15 ప్రాంతాల నుంచి వచ్చే ఊరేగింపులు ప్రధాన శోభాయాత్రలో కలిసి పాల్గొన్నాయి. సైబరాబాద్‌తో పాటు నగరంలోని తూర్పు, మధ్య, ఉత్తర మండలాల్లో మొత్తం 27 కి.మీ మేర ఊరేగింపు జరిగింది.

హనుమాన్ ఊరేగింపు కోసం పోలీసులు 12 వేల మందితో బందోబస్తు, 450 సీసీ కెమెరాలతో నిఘా

తరువాయి 2లో..

## ఊపిరాడకే రోహిత్ తివారీ మృతి

- వైద్య నివేదికలో వెల్లడి
- హత్య కేసుగా నమోదు చేసిన దిల్లీ పోలీసులు

దిల్లీ: ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి ఎన్డీ తివారీ కుమారుడు రోహిత్ శేఖర్ ఆకస్మికంగా మ ృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆయన ఊపిరాడక పోవడంతోనే మ ృతి చెందినట్లు వైద్య నివేదికలో వెల్లడైంది. దీంతో ఆయన మ ృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పోలీసులు హత్యకేసుగా నమోదు చేసి క్రైమ్ బ్రాంచికి అప్పగించారు. ఫోరెన్సిక్, క్రైమ్ బ్రాంచి బ ృందాలు ఆయన నివాసానికి చేరుకుని ఆధారాలు సేకరిస్తున్నాయి. మరోవైపు రోహిత్ మ ృతిపై ఎలాంటి అనుమానాలు

తరువాయి 2లో..




## తెలుగు రాష్ట్రాల్లో పొడి వాతావరణం

### క్యూములో నింబస్ మేఘాల ప్రభావంతో ఒకటి రెండు చోట్ల వర్షాలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలలో వాతావరణం పొడిగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. క్యూములో నింబస్ మేఘాల ప్రభావంతో ఒకటి రెండు చోట్ల వర్షాలు పడే అవకాశం ఉంది అని తెలిపారు.

హైదరాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ప్రకాశం, కృష్ణా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

వాయువ్య దిశ నుంచి వీస్తున్న పొడిగాలుల ప్రభావంతో సాధారణం కంటే 2, 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దీంతో కొద్ది పాటి వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నాయి.





విజయమ్మ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ స్ఫూర్తి ప్రదాయిని వై.ఎస్.విజయమ్మ వేరే దశంలో హెల్త్‌కార్డుని చూసి ఆరోగ్యంనకు సంబంధించి అన్ని రుగ్మతలకు వైద్య చేయడం చూసి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇది వుండాలని, ప్రతి పేదవాడు కూడా ఆరోగ్యంగా ఉండాలని ఆమె కోరిన కోరిక వలన ఆరోగ్యశ్రీ పథకం పెట్టడం జరిగింది.

# రెండు లారీ లు ఢీ కొని ఇద్దరు మృతి



భీమునిపట్నం : ఆనందపురం మండలం బోయపాలెం వద్ద శుక్రవారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు లారీ లు ఢీ కొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఉదయం సుమారు 1.45 నిముషాలకి ఈ ప్రమాదం జరిగింది. విశాఖ పట్నం నుంచి తగరపువలస వైపు ఐరన్ ఓర్ లోడు తో వస్తున్న లారీ నెంబర్ CG 04 LE 9013 బోయపాలెం వద్దకు వచ్చేసరికి ఎడమ టైర్ పేలి పోవడంతో రోడ్ పక్కన ఆపి డ్రైవర్ టైరు మారుస్తుండగా అదే దిశ లో వచ్చిన లారీ నెంబర్ న్యా 05 ాచీ 9625 అతి వేగంగా వచ్చి బలంగా ఢీ కొంది. వెనుక నుంచి బలంగా గుద్దడంతో లారీ ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. డ్రైవర్ రెండు కాళ్ళు కూడా లారీ లో ఇరుక్కుపోయాయి. అదే విధంగా ముందు లారీ కి మరమ్మత్తులు చేస్తున్న డ్రైవర్ కాళ్ళ పైనుండి టైర్ వెళ్లడంతో అతను కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఇరువురినీ హుటాహుటిన కెజిహెచ్‌కి తరలించారు. వైద్యం జరుగుతుండగా ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటన వలన జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. విజయనగరం, శ్రీకాకుళం వెళ్లే వాహనాలు భీమిలి మీదుగా వెళ్లాయి.

కొంతసేపటి తరువాత క్రేన్ ల సహాయంతో రహదారిపై ఉన్న లారీ లను తొలగించారు. ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఈస్టర్ కొరకు సమాదులకు రంగులతో అలంకరణ...

భీమునిపట్నం : క్రైస్తవులు యేసు పునరుత్థానం(ఈస్టర్) ఆదివారం కొరకు తమ పితరుల సమాధులు రంగు రంగుల తో అలంకరిస్తున్నారు.యేసు రెండవ రాకడలో తిరిగి వస్తారని ఆయనతో పాటు ఈ సమాదిలలో పితరులు లేస్తారని నమ్మకం. ఈస్టర్ రోజున ఉదయం 5 కి వెళ్లి పూలు జల్లి కొవ్వితులు వెలిగిస్తారు...ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఎక్కడెక్కడో ఉన్న వారి కుటుంబీకులు వచ్చి ఈ కార్యక్రమములో పాల్గొని. ఐక్య ఆరాధనకు చేస్తారు.ఈ కార్యక్రమం చిట్టివలస మిషన్ (సిఎస్ఐ) చర్చి ఆద్వర్యం లో జరుగుతా యని ప్రెసిడెంట్ డాక్టర్ డిజే మోహన్ కుమార్, కార్యదర్శి సిహెచ్. సుహాసిని, ట్రేజరర్ తదితరులు పాల్గొన్నారు. ఘనముగా గుడ్ ఫ్రైడే శుక్రవారం ఏసు శిలువ వేసిన నాడు పలికిన 7 మాటలు ద్యానించారు .40 రోజుల ఉపవాసం ముగింపు పలికారు .అనేకమంది భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొని దేవుని 7 మాటలు ఆలకించి ప్రత్యేక ప్రదనలు జరిపారు ఈ నెల 22 న మూడు గంటల వరకు ఆరాధన జరిగుతాదని. భక్తులకు మజ్జిగ జ్యూస్ అందజేశారు.

# కె.కె.రాజు కార్యాలయంలో ఘనంగా విజయమ్మ జన్మదిన వేడుకలు



సీతమ్మధార : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైయస్ విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా బాలయ్య శాస్త్రి లేవుట్ లో గల విశాఖ ఉత్తర పార్టీ కార్యాలయంలో ఉత్తర వైయస్సార్ సీపీ అభ్యర్థి కె కె రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ లో గల వైసిపి నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం.5:00 గ.. కేక్ కటింగ్ చేసి, పాపహోమ్ పిల్లలకు,పండ్లు, బిస్కట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు ముఖ్య నాయకులు, సిటి నాయకలు, పార్లమెంట్ నాయకలు, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఒక ప్రైవేట్ కార్యక్రమంలో అనకాపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్ది డాక్టర్ సత్యవతికి ఆమె చిత్రాన్ని డ్రాయింగ్ రూపంలో చిత్రించి బహూకరిస్తున్న అభిమానులు

# ఘనంగా ఆదిత్యుని ఉత్సవమూర్తుల తీరువీధి



అరసవల్లి : అరసవల్లి సూర్యనారాయణస్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా తిరుమంగయాళ్వారుల చరిత్ర సంవా దం జరిగింది. నిత్యోపాసన, నిత్యార్చన, మంగళహారతి కార్య క్రమాలు నిర్వహించారు. ఆదిత్యుని ఉత్సవమూర్తులకు చైత్రశుద్ధ చతుర్దశి సందర్భంగా సింహ వాహనంపై నాలుగు మాడ వీధుల్లో తిరువీధి నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉద్యానవనంలో తిరుమంగ యాళ్వారుల చరిత్ర సంవాదం, విన్నపాలు నిర్వ హించారు. ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలిశంకరశర్మ ప్రత్యేక పూజలు చేశారు. భాస్కరభట్ల నరసయ్యశర్మ, భాస్కరభట్ల శ్రీరామ్మూర్తిశర్మ, బంకుపల్లె రమేష్‌శర్మ, డా.పులఖండం శ్రీనివాసరావులు సంవాదకులుగా పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో చలివేంద్రాలు ప్రారంభిస్తున్న ఇఇ చిరంజీవులు



ములగాడ : రోజురోజుకు ఎండలు తీవ్రత ఎక్కువగా అవడంతో పారిశ్రామిక ప్రజలు చాలా దప్పిక తీర్చుకోవడం కోసం ఇబ్బందులు పడుతున్నారు దీన్ని ద ృష్టిలో పెట్టుకుని జీవీఎంసీ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలో పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేశారు వీటి ప్రారంభోత్సవానికి జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇఇ చిరంజీవులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఆయన చేతుల మీదగా మజ్జిగను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధాన రహదారి మీద చాలా మంది ప్రయాణికులకు దాహం తీర్చడం ఉద్దేశ్యంతో జీవీఎంసీ చలివేంద్రయాలను ఏర్పాటు చేసిందని దీన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు కార్యక్రమం జివిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే ప్రమాదాలు నివారించాలి

### ప్రాంతీయ అగ్నిమాపకశాఖాధికారి జి.శ్రీనివాసులు

ఎచ్చెర్ల : అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలు నివారించుకోవాలని అగ్నిమాపకశాఖ ప్రాంతీయ అధికారి జి.శ్రీనివాసులు అన్నారు. ఎచ్చెర్ల మండలం అరిణాంఅక్కివలస పంచాయతీ పరిధిలోని స్థానిక నాగార్జున అగ్రికెం పరిశ్రమలో బుధవారం జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పరిశ్రమలో పనిచేసే సిబ్బంది అగ్నిమాపక యంత్రాల వాడకం, స్వీయభద్రత పరికరాలు వినియోగంపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. అగ్నిప్రమాదాల నివారణ, అగ్నిమాపక పరికరాలు ఉపయోగించే విధానం వంటి అంశాలపై తమ శాఖాపరంగా ప్రతి నెలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో పరిశ్రమల్లో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖలో అధునాతన ప్రక్రియలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

## జీసస్ జీవితం మహోత్యాగానికి గుర్తు

పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం.. ఇవి జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం అని జగన్ పేర్కొన్నారు. ఈ మేరకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది.

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తా

సానుకూలంగా స్పందించారు. ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. దీనిపై ఎన్నికల మే 23న ఎన్నికల ఫలితాల తర్వాత పూర్తిస్థాయిలో నిర్ణయం వెలువరిస్తానని ఆయన తెలిపారు.

రాజకీయ పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు చాలా కాలం కిందటే ప్రకటించిన రజనీ.. ఇప్పటివరకు పార్టీ పేరు, విధివిధానాలపై స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయన చేసిన ప్రకటన అభిమానుల్లో ఉత్సాహం నింపింది. మరోవైపు రజనీ ప్రకటనపై ప్రముఖ నటుడు, మక్కల్‌నీది మయ్యం అధ్యక్షుడు కమల్‌హాసన్ స్వాగతించారు.

## విశాఖలో డ్రగ్స్ కలకలం...

విశాఖ రుషికొండ సమీపంలో ఓ పార్టీలో డ్రగ్స్ వినియోగించిన ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 13న సోనీ అనే వ్యక్తి రుషికొండలో పార్టీ నిర్వహించాడు. అక్కడ డ్రగ్స్ వాడుతున్నారన్న సమాచారంతో పోలీసులు వెళ్లి తనిఖీలు చేసినా.. ఎలాంటి ఆధారాలు దొరకలేదు. పోలీసుల కన్నుకప్పి దాచిన డ్రగ్స్‌ను రెండు రోజుల తర్వాత రుషికొండ నుంచి తరలించేందుకు ప్రయత్నించిన సత్యనారాయణ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోవా నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. పార్టీలో డ్రగ్స్ వాడిన మరో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నగదు, డ్రగ్స్, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు సోనీ పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

### విశాఖ రేవ్ పార్టీ డ్రగ్స్ కేసులో మరో ఇద్దరు అరెస్ట్

నగరంలో జరిగిన రేవ్ పార్టీ డ్రగ్స్ కేసులో మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురిని అరెస్ట్ చేశారు. నిందితుల కాల్ డేటా ఆధారంగా టాస్క్‌ఫోర్స్ పోలీసుల దర్యాప్తు జరుపుతున్నారు. కోడ్ లాంగ్వేజ్‌లో డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. ఆన్‌లైన్‌లోనూ డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్టు దర్యాప్తులో తేలింది. డ్రగ్స్ సరఫరా కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌లు కూడా ఉన్నట్టు గుర్తించారు. ఈవెంట్ ఆర్గనైజర్ వీర రాఘవ అలియాస్ సోను కోసం గాలింపు చేపట్టారు. ఇతర రాష్ట్రాల డ్రగ్స్ మాఫియాతో సోనుకు సంబంధాలున్నట్టు విచారణలో తేల్చారు. ఇదిలా ఉంటే ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుబ్బారావు వారం రోజుల సెలవుపై వెళ్లడం గమనార్హం.

గత శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హోరెత్తిపోయే శబ్దాలతో .. అసభ్యకర నృత్యాలతో రెచ్చిపోయిన యువతపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో .. పోలీసులు అక్కడికి చేరుకుని.. వారిని పంపించేసినట్టు సమాచారం.

## ఒకే వేదికపై ఉత్తర దక్షిణ ధృవాలు

సమాజ్ వాదీ పార్టీ (ఎస్పీ), మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి మధ్యే పోటీ అధికంగా ఉండేది. ప్రస్తుతం ఎస్పీ బాధ్యతలు అఖిలేశ్ యాదవ్ నిర్వహిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ రెండు పార్టీలు పొత్తు పెట్టుకున్న సందర్భంగా శుక్రవారం మెయిన్‌పురిలో ప్రచార సభను నిర్వహించారు. ఇందులో ఇరు పార్టీల అగ్రనేతలందరూ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ములాయం మాట్లాడుతూ... ఎస్పీ మద్దతుదారులంతా మాయావతిని ఎల్లప్పుడూ గౌరవించాలి. మనకు ఎప్పుడు అవసరం వచ్చినా ఆమె మనకు మద్దతుగా నిలబడ్డారు. నాకు ఓటు వేయమని మిమ్మల్ని కోరడానికి ఆమె ఈ రోజు ఇక్కడకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆమెకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా మాయావతి మాట్లాడుతూ... మెయిన్‌పురిలో అందరూ ములాయం సింగ్ యాదవ్‌కు మద్దతు తెలపండి. ఎస్పీకి ఓట్లు వేయండి. ఆయన వెనకబడిన తరగతుల వారి అభివృద్ధి కోసం కృషి చేసే నిజమైన నేత. మెయిన్‌పురిలో ఆయన చాలా కాలంగా గెలుపొందుతున్నారు. ఆయన ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. మెయిన్‌పురికి సేవ చేయడంలో నిబద్ధతతో ఉన్నారు. ఆయన ఈ ప్రాంతానికి నిజమైన సేవకుడిగా ఉన్నారు. ఆయన ప్రధాని మోదీలా నకిలీ సేవకుడు కాదు. ఎస్పీ గుర్తు సైకిల్‌ను మర్చిపోకండి. ఆయనను గెలిపించండి. భాజపా, కాంగ్రెస్ అసత్య హామీలను గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ కనీస ఆదాయ భరోసా అంటూ మభ్యపెడుతోంది. భాజపాను ఓడించడానికి ఎస్పీతో బీఎస్పీ కలిసింది. ఇరు పార్టీల మధ్య ఉన్న విభేదాలను పక్కకు పెట్టి అందరూ ఒకటిగా పని చేయండి అని వ్యాఖ్యానించారు. కాగా, 1996, 2004, 2009, 2014 లోక్‌సభ ఎన్నికల్లో మెయిన్‌పురి నుంచి ములాయం భారీ మెజార్టీతో విజయం సాధించారు.

## టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

పార్టీ ఏం చెప్పినా ఉపయోగం లేదని అన్నారు. ఆరిపోయే దీపానికి వెలుగెక్కువని ఎద్దేవా చేశారు. నూరు శాతం టీడీపీ గెలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎవరూ చింతపడనవసరంలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదే విషయం చెప్పారని, దీంతో అందరికీ టీడీపీ గెలుస్తుందనే నమ్మకం వచ్చిందని వారన్నారు. జగన్ ఓడిపోవడం ఖాయమన్నారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

ఏర్పాటు చేశారు. శోభాయాత్ర నేపథ్యంలో నగరంలో పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు.. శోభాయాత్రలో పాల్గొన్నారు.

## ఊపిరాడకే రోహిత్ తివారీ మృతి

లేవని, అతడిది సహజ మరణమేనని రోహిత్ తల్లి ఉజ్వలా తివారీ పేర్కొన్నారు. శేఖర్ ఆకస్మికంగా మ ృతి చెందినట్లు దిల్లీ డీఎస్పీ విజయ్ కుమార్ మంగళవారం వెల్లడించారు. ముక్కు నుంచి రక్తస్రావం అవుతున్న శేఖర్‌ను అంబులెన్సులో మ్యాక్స్ సాకేత్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మ ృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శేఖర్ మ ృతి చెందడానికి ఒక రోజు ముందు ఉత్తరాఖండ్ బయల్దేరి వెళ్లారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. వ ృత్తి పరంగా న్యాయవాది అయిన శేఖర్.. రెండేళ్లపాటు ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌కు సలహాదారుగా కూడా ఉన్నారు. రోహిత్‌ను ఎన్డీ తివారీ తన కుమారుడిగా అంగీకరించకపోవడంతో తండ్రి మీద చాలా కాలం ఆయన పోరాటం చేశారు. డీఎన్ఏ నివేదికలు, న్యాయపోరాటం ఫలితంగా ఏడు సంవత్సరాల అనంతరం 2014లో తివారీ ఆయన్ను కొడుకుగా అంగీకరించక తప్పలేదు. ఆ సమయంలోనే రోహిత్ శేఖర్ పేరు బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది.

# మా కూటమి విజయం సాధిస్తుంది..

- ఏడవసారీ గెలిచి తీరుతాం
- ప్రజలు మాకు పట్టం కడుతున్నారు

చెన్నై: తమిళనాడులో ఏర్పాటైన కాంగ్రెస్-డీఎంకే కూటమి ఏడోసారి విజయం సాధిస్తుందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కరాయికుడీకి సమీపంలోని కందనూర్ గ్రామంలో గురువారం తన ఓటు హక్కును వినియోగించుకున్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. తమిళనాడులో తమ లౌకిక వాద ప్రగతిశీల కూటమి 1971 నుంచి పొత్తుతో పోటీ చేసిన ప్రతీసారి గెలుపొందిందని తెలిపారు. రాష్ట్రంలో మా కూటమి 1971, 1980, 1996, 1998, 2004, 2009 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించింది. మిత్ర పక్షాలతో ఈ సారి కూడా పొత్తుపెట్టుకున్నాం. మరోసారి గెలుపొందుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. మా కూటమికి రాష్ట్రంలో పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది అని వ్యాఖ్యానించారు. తమ కూటమికి ఓటు వేసి, రాష్ట్రంలో, కేంద్రంలో కొత్త ప్రభుత్వం వచ్చేలా చేయాలని ఆయన ప్రజలను కోరారు.

దేశంలోని లౌకిక వాదాన్ని, స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడం కోసం లౌలిక వాద ప్రగతిశీల కూటమి గెలవాల్సి ఉంది. చట్టం ముందు అన్ని మతాలు, సమాజాంలోని అన్ని వర్గాలు ఒకటేనని భావిస్తున్న ప్రజలు మా కూటమికి మద్దతు తెలుపుతారు. మన దేశం, ప్రజల గొప్పదనాన్ని, సంస్కృతిని మనం సమర్థించాలి.

ఈ ఎన్నికల అనంతరం కేంద్రంలోని ఫాసిస్ట్ ప్రభుత్వం తొలగిపోతుంది. తమకు కేంద్రంలో లౌకిక ప్రభుత్వమే కావాలని తమిళనాడు ప్రజలు చాలా స్పష్టతతో ఉన్నారు అని చిదంబరం వ్యాఖ్యానించారు.

# జ్యోత్స్న కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం - నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్

ములగాడ: నగరంలో బీటెక్ చదువుతున్న సింగంపల్లి జ్యోత్స్న మృతిపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని అనుమానాలు వీడాలంటే పోలీసులు ఎలాంటి ఒత్తిడిలకు లోనవకుండా సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆమె కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ పోరాడుతుందని పారిశ్రామిక ప్రాంతం 49 వ వార్డు జనత కాలనీలో నివసిస్తున్న జ్యోత్స్న కుటుంబ సభ్యులను శుక్రవారం నేషనల్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ సభ్యులు పరామర్శించారు.

అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు

నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు రౌతు రాధ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న ఇలాంటి దాడులకు ప్రభుత్వం బాధ్యత వహించి మహిళలకు రక్షణ కల్పించాలని గతంలో ఇలాంటి కేసులు నమోదు అయినప్పటికీ మహిళల పట్ల అత్యాచారాలు తగ్గలేదని లైంగిక దాడులకు పాల్పడే వారికి కఠినమైన శిక్షలు విధించాలని జ్యోత్స్న కేసు పోస్టుమార్టం నివేదిక ఆధారంగా



కేసు పురోగతిని పరిశీలించి దోషులను కఠినంగా శిక్షించాలని మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటామని ఆమె అన్నారు.

# నగర కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దేవర నాగ సునంద



డాబాగార్డెన్స్: ఎంతో ఘనకీర్తిగల కాంగ్రెస్ పార్టీకి విశాఖ నగర అధ్యక్షురాలుగా దేవర నాగ సునంద నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు, పార్టీలోని అన్ని వర్గాలను కలుపుకుని విజయపథంలో పార్టీని నడుపుతున్నారు. తనకు ఈ పదవి ఇచ్చిన కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర, జిల్లా నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కవి, 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల మధుసూదనరావు, ఎర్రం శెట్టి శ్రీనివాస్, గంప గోవింద్, వజ్జీపర్తి శ్రీనివాస్, యువజన సంఘ నాయకులు, మహిళా సంఘ నాయకులు, తదితరులు పాల్గొని నూతన అధ్యక్షురాలికి పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.

# కేఆర్ఎం కాలనీలో పోషణ పండగ



మద్దిలపాలెంః అర్బన్-2 ప్రాజెక్ట్ మద్దిలపాలెం సెక్టారులోగల కేఆర్ఎం కాలనీ-1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వేడుక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఆర్. సుబ్బలక్ష్మి బాలామృతంపై అవగాహన కల్పించి బాలామృతంలో జంతికలు, ఇడ్లీలు, అట్లు, అరిసెలు, బిస్కెట్లు, లడ్డు మొదలగునవి చేసుకుని పిల్లలకు తినిపించాలని, వారిని ఆరోగ్యవంతులుగా చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# ఉపాధి పనులకు ఎండ దెబ్బ

గొలుగొండః ఎండ తీవ్రత రోజురోజుకూ పెరగడంతో ప్రధానంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనికి వెళితే గిట్టుబాటు కాక, ఎండకు పని చేయలేక నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. మండలంలో 24 పంచాయతీల్లో సుమారుగా 3వేల మంది ఉపాధి కూలీలు పని చేస్తున్నారు. ఈ సమయంలో ఈ వారం రోజుల నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉంది. దీంతో కనీసం రోజు రూ.100 కూడా గిట్టుబాటు కాలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వేసవిలో కూలీ రేట్లు పెంచాలని కోరుతున్నారు.

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 13వ వర్ధంతి



డాబాగార్డెన్స్: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 13వ వర్ధంతి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రీ సయన కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట వాసుదేవరావు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కోర్టు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోట వాసుదేవరావు మాట్లాడుతూ ఇంతకు మునుపు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సందర్భంలో అప్పటి మంత్రి ధర్మాన ప్రసాదరావు సహకారంతో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరెడ్డి జిల్లా కోర్టు వద్ద సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని స్థాపించారని ఆయన గుర్తు చేశారు. సర్దార్ గౌతు లచ్చన్న మహాత్మా గాంధీ తో కలసి బ్రిటిష్ వారితో పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. బీసీల కోసం, అన్నదాతల కోసం పాదయాత్ర చేసిన మొట్టమొదటి ఆంధ్ర ప్రదేశ్ తెలుగు బిడ్డ గౌతులచ్చన్న అని పేర్కొన్నారు. భారతదేశంలో సర్దార్ బిరుదును పొందిన రెండో వ్యక్తి గౌతు లచ్చన్న అన్నారు. కాబట్టి వంద అడుగుల విగ్రహాన్ని స్మారక భవనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సయన కుల నాయకులు గోపాలకృష్ణ, జగ్గారావు, రమణ ,చిట్టి బాబు ,ప్రసాదు, బీసీ కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తంశెట్టికి డాక్‌యార్డ్ ఉద్యోగుల మర్యాదపూర్వక సత్కారం



విశాఖపట్నం : అనకాపల్లి పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావును నేవల్ డాక్‌యార్డ్ (కెటిబి) అసోసియేషన్ ఉద్యోగులు శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు నేతృత్వంలో ఉద్యోగులంతా అవంతిని కలిసి ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ డాక్‌యార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషిచేస్తున్నామన్నారు. కొత్త ప్రభుత్వాలు కొలువుతీరగానే ఆయా పార్టీల నేతలను కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరతామన్నారు. కాకానినగర్‌లో నిర్మిస్తున్న ఉద్యోగుల సంక్షేమ భవన్‌ను త్వరలో పూర్తిచేస్తామన్నారు. ఇందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బత్తుల చిరంజీవి, ప్రధాన కార్యదర్శి ఐ. భాస్కరరావు, వివిధ విభాగాలకు చెందిన సంఘం నేతలు ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో గురుకుల వేసవి శిక్షణా శిబిరం

విశాఖపట్నంః ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో స్కూలు మరియు కాలేజీ విద్యార్థిని, విద్యార్థులకు సాగర్ నగర్ ఇస్కాన్ మందిర ప్రాంగణంలో మే నెలలో బ్యాచ్‌ల వారీగా వేసవి శిక్షణా శిబిరం నిర్వహించబడును.

గురుకుల వేసవి శిక్షణా శిభిరం

మే 5 వ తేది నుండి మే 12 వ తేదీ వరకు జరుగు మొదటి బ్యాచ్ 9 నుండి 16 సవత్సరముల వయస్సు గల విద్యార్థినీ, విద్యార్థుల కొరకు రూపొందించ బడింది. ఈ శిక్షణా శిబిరంలో యోగ, పార్థన, ధ్యానం, సంగీతం, డ్యాన్ డ్యాన్స్, ఫిలాసఫీ, క్రాఫ్ట్, చిత్రలేఖనం, ఎరోబిక్స్, పూజ, సంత, శ్లోకపఠనం, నిధివేట, డ్రామా, మ్యాజిక్ షో, రామాయణ, మహాభారతాలకు సంబందించిన కథలు, పెయింటింగ్ మొదలగునవి ఉంటాయి. సాగర్ నగర్ ఇస్కాన్ మందిర ప్రాంగణంలో పూర్తిగా ఆహ్లాద గురుకుల వాతావరణంలో జరుగు ఈవేసవి శిక్షణా శిభిరం ద్వారా విద్యార్థులు తమంత తాముగా సెల్ ఫోన్లు, టాబ్లు, వంటి వాటికి అతీతంగా ఎన్నో ఆద్యాత్మిక, ప్రాపంచిక విషయాలను నేర్చుకునే అవకాశం ఉంటుంది. ఆహ్లాదకరమైన వాతావరణంలో, రుచికరమైన ప్రసాదం (భోజనం) మరియు శీతలీకరణ బస ఏర్పాటు చేయడమైనది. వేసవి శిక్షణా శిబిరం ప్రత్యేక బ్యాచ్ 3 నుండి 6 సంవత్సరముల వయసు గల వారి కొరకు ఉదయం 09.00 గంటలనుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు సిరిపురం ప్రభుత్వ అతిధి గృహం ఎదురుగా గల డివైన్ టచ్ స్కూలు నందు మరియొక బ్యాచ్ డే వేసవి శిక్షణా శిబిరం నిర్వహింప బడుతుంది. చిన్నారులకు ఉత్సాహాన్ని కలిగించే సంగీతం, స్కేటింగ్, యోగ, కథలు, ఫీల్డ్ టిప్స్, పెయింటింగ్, క్రాఫ్ట్ వర్క్ వంటి మరెన్నో ఉల్లాసభరితమైన అంశాలతో ఈ చిన్నారుల శిక్షణా శిబిరం నిర్వహింప బడును. రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరములకు: 0891-2592233, 9441792704 నంబర్లలో సంప్రదించగలరు.

# ఏపీపీఎస్సీ పరీక్షలను తెలుగులో రాయనివ్వాలి



డాబాగార్డెన్స్: ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు ఇతర పోటీ పరీక్షల్లో ఆంగ్లంతోపాటు తెలుగులో కూడా పరీక్షలు రాసేందుకు అభ్యర్థులకు అవకాశం కల్పించాలంటూ లోక్ నాయక్ ఫౌండేషన్ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కోరారు.

శుక్రవారం ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసే జిఓ, పరిపాలన ప్రత్యుత్తరాలు అన్నీ తెలుగులోనే ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.

ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకు తెలుగు ప్రధాన సబ్జెక్టుగా ఉంచాలన్నారు. తెలుగు మీడియంలో చదివే విద్యార్థులకు ఊరటగా ఈ ప్రక్రియ నిలుస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. తెలుగు భాష పరిరక్షణ కై ఎన్నో ఉద్యమాలను చేశారని ఆయన గుర్తు చేశారు.

ప్రభుత్వాలు మారినా తెలుగు భాష ప్రాధాన్యంపై తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన చెందారు.

# నీరు పుష్కలంగా వున్నా సరఫరా లోపమే ప్రధాన కారణం

విశాఖపట్నంః పురుషోత్తపట్నం లిఫ్ట్ నిర్మాణంతో ఏలేరు కాలువలో వచ్చే నీరు సమృద్ధిగా పెరిగింది. గతంలో వేసవి కాలంలో 40 ఎంజిడిల నీరు వస్తే ఇప్పుడు 115 ఎండిజిడిల నీరు ఏలేరు కాలువ నుంచి వస్తున్నది. స్టీల్‌ప్లాంట్‌లో రెండవ రిజర్వాయరు ప్రారంభమైంది. ఏలేరు కాలువ నీరు సగం స్టీల్‌ప్లాంట్ ఉపయోగించుకోగా మిగిలిన సగానికిపైగా నీరు విశాఖ ప్రజలకు అందుతున్నది. రైవాడ రిజర్వాయర్‌లో నీరు ఈ సంవత్సరం తగ్గింది. మిగిలిన మేఘాద్రిగెడ్డ, తాటిపూడి లాంటి ముఖ్య రిజర్వాయర్‌లో నీటి కొరత లేదు. మొత్తంగా నీరు పుష్కలంగా వున్న సరఫరా లోపమే నీటి కొరతకు ప్రధాన కారణం. ప్రతి సంవత్సరం వేసవిలో ఏలేరు కాలువలో డెడ్ స్టోరేజ్ నీరు వాడుకోవలసి వచ్చేది. గతంలో ఏలేరు రిజర్వాయర్‌లో 3 టిఎంసిలు వుండేది. కాని పురుషోత్తపట్నం లిఫ్ట్ ఏర్పడ్డంతో నేడు 20 టిఎంసిలపైగా నీరు వుంది. మే, జూన్ మాసాల్లో కూడా ఎటువంటి కొరత రాదు. గతంలో కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు పోలవరం వస్తుందని పురుషోత్తపట్నంకు లిఫ్ట్ అక్కర్లేదని పది సంవత్సరాలు జాప్యం చేశారు. గత పది సంవత్సరాల నుంచి సిపిఎం పురుషోత్తపట్నం లిఫ్ట్‌పై పోరాడుతూనే వుంది. ఎట్టకేలకు పురుషోత్తపట్నం లిఫ్ట్ గత సంవత్సరం నిర్మాణం పూర్తి అయ్యింది. అందువల్ల ఏలేరు రిజర్వాయర్‌కు వేసవి కాలంలో కూడా ఎటువంటి నీటి కొరత లేకుండా పోయింది.

ఉన్న నీటిని ప్రజలకు అందించడంలో ప్రభుత్వాల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నది. అందువల్ల విశాఖ ప్రజలు నీటి కొరతతో మలమలమాడుతున్నారు. భారీ అపార్ట్‌మెంట్లు, మెడ్‌సిటీ ప్రాంతమైన ఆరిలోవ ప్రజలకు బోర్లు ఎండిపోయాయి. ఆరిలోవలో లక్షమంది ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొండవాలు ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం. కార్పొరేషన్ ఇచ్చే గంట లేదా అర గంట నీరు చాలక ఇళ్ళు ఖాళీ చేస్తున్నారు. నీటి మీటర్లు పెట్టడానికి బలవంతంగా కార్పొరేషన్ కనెక్షన్‌లు ఇచ్చినా నాశిరకం పైప్‌లైన్లతో నీరు అతి తక్కువగా ప్రజలకు అందుతున్నది. వేసవి కాలం వస్తుందని సంవత్సరం ముందు తెలిసినా ప్రభుత్వ యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం ప్రధాన లోపంగా వుంది.

నీరు ప్రజలకు అందించడానికి మేఘాద్రిగెడ్డపై నుంచి




మూడసర్లోవకు పైప్‌లైన్‌వేసి రిజర్వాయర్ నింపాలి. కూర్మన్నపాలెం వద్ద ''రావుల చెరువు''కు కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి నీరు నింపాలి. కార్పొరేషన్ పరిధిలో రిజర్వాయర్లు ( పాత చెరువులు) నీరు ఎందుకు నింపరు? ఈ రెండు రిజర్వాయర్లు వల్ల భూగర్భజలాలు పెరుగుతాయి. లక్షలమందికి నీటి కొరత తీరుతుంది. కొండల మీద రిజర్వాయర్లు నిర్మించి కొండవాలు ప్రాంతాల్లో ప్రజానీకానికి నీరు అందించవచ్చు. తక్షణం ట్యాంకర్లు పెంచడం ద్వారా తక్షణం నీటి సమస్యను పరిష్కరించవచ్చు. టెండర్లు వేసినా కాంట్రాక్టర్లు రాలేదనే పేరుతో ట్యాంకర్లు పెంచకపోవడం సిగ్గుచేటు. హౌసింగ్ కాలనీలు నీటి సమస్యవల్లే ఖాళీగా వెలవెలబోతున్నాయి. విశాఖ కార్పొరేషన్ కనీసం మంచినీరు కూడా ప్రజలకు అందించకుండా స్మార్ట్‌సిటీ అని చెప్పుకోవడం ఎవరి మొప్పుకోసం? ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నీటి సమస్యపై దృష్టి కేంద్రీకరించాలి. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేయాలి.

పోలవరం, సుజలస్రవంతి పూర్తయినప్పుడే ఉత్తరాంధ్రలో మంచినీరు, సాగునీరు, పరిశ్రమలకు కావాల్సినంత నీరు లభిస్తాయి. జంఝావతి నీటి సమస్యపై ఒరిస్సా రాష్ట్రంతో చర్చలు జరిపి జంఝావతి రిజర్వాయర్‌లో 1 టిఎంసి బదులు 4 టిఎంసిలు నీరు వచ్చేటట్లు కృషి చేయాలి. జంఝావతిని 300 అడుగుల దిగువన వున్న తాటిపూడితో కలపడం ద్వారా ఉత్తరాంధ్రలో నిజమైన నదుల అనుసంధానం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు ఉత్తరాంధ్ర నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం కోరుతున్నది.

# గుడ్‌ఫ్రైడే సందర్భంగా శాంతి ర్యాలీ

రావికమతంః గుడ్‌ఫ్రైడే సందర్భంగా కొత్తకోట ఆర్‌సిఎం చర్చి అద్భుత బాలయేసు దేవాలయం ఫాస్టర్ విజయభాస్కర్ అధ్వర్యంలో శుక్రవారం కొత్తకోటలో శాంతి ర్యాలీ నిర్వహించారు. కొత్తకోట, రోలుగుంటకు చెందిన పలువురు భక్తులు ఉదయం 7 గంటల నుంచి ఉపవాసాలతో భక్తులు శాంతి ర్యాలీ నిర్వహించారు. పురవీధుల్లో మేరీమాతను ఏసుప్రభువును తలచుకుంటూ



ప్రత్యేక గీతాలతో శాంతి ర్యాలీ చేశారు.

## వార్డుల వారీగా
# మున్సిపాలిటీ ఓటర్ల విభజన

నర్సీపట్నంః మున్సిపల్ ఎన్నికలకు వీలుగా మున్సిపాలిటీ ఓటర్ల జాబితా తయారీ పనులు కొనసాగుతున్నాయి. మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉద్యోగులంతా వార్డుల వారీగా ఓటర్లను గుర్తించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ ఓటర్ల జాబితాను సిద్ధం చేసి వచ్చే మే నెల 1వ తేదీన తెలియజేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపాలిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఇక్కడ అసెంబ్లీ ఓటర్ల ఆధారంగా నర్సీపట్నం పురపాలిక ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. ఇందులో వార్డులు వారీగా వీరిని విభజించే పనులను ఇప్పుడు బిల్లులు వసూలు చేసే గుమాస్తాలు తదితర ఉద్యోగులు చేపడుతున్నారు. ఈ తంతు పూర్తయిన తర్వాత 27 వార్డుల జాబితాను తయారు చేస్తారు. వీటిని ప్రభుత్వ కార్యాలయాన్నింటిలోనూ ప్రదర్శించనున్నారు.

# ఉపాధి బకాయిలు వెంటనే విడుదల చేయాలి

రోలుగుంటః ఉపాధి బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి డిమాండ్ చేశారు.

శుక్రవారం రోలుగుంట మండలం శరభవరం, కొవ్వూరు, నాయుడుపాలెం గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్ద వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 100 కోట్ల బకాయిలు ఉన్నాయని అన్నారు.

మండలంలో కూడా నాలుగు వారాల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ డబ్బులు వేరొక దానికి ఉపయోగిస్తున్నారని చెప్పారు. పని ప్రదేశాల్లో టెంట్‌లు, మెడికల్ కిట్లు, మజ్జిగ వంటివి ఇవ్వలేదన్నారు.

ఎండలో కూలీలు నీడ లేక మంచినీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని, మెడికల్ కిట్లు, టెంట్లు, మజ్జిగ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు, వీర్రాజు, రమణ, శివ పాల్గొన్నారు.

# తాండవ నదిలో ఇసుక తవ్వకాలు చేస్తే కేసులు

**తహశీల్దార్ లక్ష్మణప్రసాద్**

నాతవరంః తాండవ నది ఇసుక తవ్వకాలు చేస్తే కేసులు నమోదు చేస్తానమి తహశీల్దార్ లక్ష్మణప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తాండవ నదిలో ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవన్నారు. అందువల్ల ఎవరైనా తాండవ నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిగితే మైనింగ్ కింద కేసు నమోలు చేస్తామన్నారు. ఇసుక తవ్వకాలు నిర్వహిస్తూ పట్టుబడిన ట్రాక్టర్లకు గతంలోలా జరిమానా విధించి విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. నేటి నుంచి తాండవ నదిలో రాత్రి వేళలో సైతం ప్రత్యేక నిఘా పెడతామన్నారు. నదీ పరిసరాల్లోని వీఆర్వోలు ఇసుక తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## ఒప్పంద కార్మికులకు జీతాలు పెంచాలి

యలమంచిలి రూరల్ః మున్సిపల్ కాఇ్మకుల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా పురపాలిక ఉద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు నిరసన తెలుపుతున్నామని ఏఐటియుసి కార్యదర్శి ఏసుదాసు తెలిపారు. ఒప్పంద కార్మికులకు ఏడాదికి 15 సెలవులు అమలు చేయాలన్నారు. గతంలో బాకీ ఉన్న 50శాతం అరియర్స్ వెంటనే చెల్లించాలని, జీతాలు పెంచాలని కోరారు. ఈ మేరకు యలమంచిలి మున్సిపల్ కమిషనర్ సింహాచలంకు వినతిపత్రం అందజేశారు.

# నిధులు రాక నిలిచిపోయిన పనులు

కొయ్యూరుః సకాలంలో ఉపాధి నిధులు మంజూరు కాక పనులు నిలిచిపోతున్నాయి.

మండలంలో వేసిన సిసి రోడ్లకు సంబంధించి రూ.3కోట్ల కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంది. ఈ నిధులు మంజూరు కావడం లేదు. కాంట్రాక్టర్లు రోడ్లు వేసిన కొన్ని నెలలకు గాని నిధులు మంజూరు కాకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండలంలో వేసిన రోడ్లకు రూ.3కోట్లు మంజూరు కాక కొన్ని చోట్ల కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు.

ఆ నిధులు మంజూరు చేస్తేనే తిరిగి పనులు చేపట్టే వీలుంది. అయితే కొన్ని చోట్ల రోడ్లు వేసేందుకు ముందుకు వస్తున్నారు. అలాంటి వారికి మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. పెదమాకవరంలో ఐదు సిసి రోడ్లను వేయాల్సి ఉంది. దీని కోసం సిమెంట్ బస్తాలను తీసుకువచ్చారు.

ఆ సిమెంట్‌ను పంచాయతీ కార్యాలయానికి చెందిన ఒక భవనంలో ఉంచారు. నెలలు గడుస్తుండటంతో ఆ సిమెంట్ పాడైపోతుందని స్థానికులు చెబుతున్నారు. ఐదు నెలల క్రితం మూడు లారీల సిమెంట్ వేశారు. అయితే సిసి రోడ్ల మాత్రం వేయడం లేదు. ఇలా మండలంలో పలు చోట్ల వేలాది బస్తాల సిమెంట్ పాడైపోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# 'ఉద్యోగుల మనోభావాలు దెబ్బతీయొద్దు'




పాల్వంచ : సమగ్ర కుటుంబ సర్వే మొదలు లోక్‌సభ ఎన్నికల వరకు అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను విజయ వంతం చేసిన తాము లంచం తీసుకునేవారిగా ముఖ్యమంత్రికి అనిపించటం బాధాకరమని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కాక శ్రీను అన్నారు. స్థానిక పాత ఆర్డీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామ రెవెన్యూ అధికారుల జిల్లా స్థాయి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకా లను వంద శాతం ప్రజలకు చేరవేయడంలో వీఆర్వోలు కీలకంగా ఉన్నారన్నారు. భూరికార్డుల పరిశీలన, వివరాలను ఆన్‌లైన్ చేయడం, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ వరకు అన్నింటిలో ఎంతో కష్టపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వోలకు గడ్డుకాలం వచ్చిందని, రెవెన్యూ అన్న పదాన్నే లేకుండా చేస్తామనడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఏ శాఖలో విలీనం చేసినా కష్టపడి పనిచేస్తామే తప్ప భయపడే ప్రసక్తే లేదన్నారు. వీఆర్వోలు తప్పులు చేస్తే ఆ శాఖనే లేకుండా చేస్తామం టున్నారని, మిగిలిన శాఖలో ఇదే పద్ధతి అనుసరిస్తారా అని స్పందించారు. ఉద్యోగుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవ హరించడం దా ం ణ వ ం న్నా ం . కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ చౌహాన్, గౌరవ అధ్యక్షుడు భాస్కర్‌రావు, కోశాధికారి వరలక్ష్మి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, 23 మండలాల వీఆర్వోలు పాల్గొన్నారు.

## విజయభాను సంపాదకీయం

# దయనీయ స్థితిలో ఎయిర్‌వేస్

జెట్ ఎయిర్‌వేస్ సంస్థ కార్యకలాపాలను కొనసాగించలేకపోవడం భారత విమానయాన రంగ దుస్థితికి అద్దం పడుతున్నది. దేశంలో విమానయాన రంగంలో ప్రైవేట్ సంస్థలను అనుమతించిన తర్వాత 1993లో జెట్ ఎయిర్‌వేస్ ప్రారంభమైంది. క్రమంగా ఇతర దేశాలకు కూడా విమానాలు నడిపే మొదటి భారతీయ ప్రైవేట్ సంస్థగా నిలిచింది. సంస్థ కష్టాల్లో పడటానికి ముందు 123 విమానాలు దేశ విదేశాల్లో 650 పర్యటనలు చేసేవి. ఒక వెలుగు వెలిగిన సంస్థ ఇంత దయనీయ స్థితికి మారడానికి కారణం చాలావరకు యాజమాన్య లోపమే అయినప్పటికీ, విమానయాన రంగ దుస్థితిని కూడా విస్మరించలేం. సంస్థ పరిస్థితి దిగజారడంతో రుణాలిచ్చిన బ్యాంకులు మెజార్టీ ఈక్విటీ తీసుకున్నాయి. పెట్టుబడులు పెట్టేవారి కోసం బిడ్డింగ్ ప్రక్రియను కూడా ప్రారంభించాయి. వచ్చే నెలలో ఏదో ఒకటి తేలుతుందనే అభిప్రాయం నెలకొన్నది. కానీ ఈలోగా విమానాలు ఎగురడానికి కావలసిన రోజువారీ నిధులు కూడా లేవు. ఇప్పటికే ఎనిమిది వేల కోట్ల రూపాయల మేర రుణభారం ఉన్నది. అత్యవసరంగా 400 కోట్ల రూపాయలు సమకూర్చాలన్న సంస్థ కోరికను బ్యాంకులు మన్నించలేదు. దీంతో సంస్థ బుధవారం తన చివరి విమానాన్ని నడుపుతున్నట్టు ప్రకటించింది. ఈ సంస్థ నిలిచిపోవడం వల్ల ఇరువై వేల మందికి పైగా ఉద్యోగస్థుల భవితవ్యం ఆందోళనకరంగా మారింది. మరోవైపు ప్రయాణ చార్జీలు పెరిగే అవకాశం ఉందని అనుకుంటున్నారు. సంస్థ యజమాని నరేశ్ గోయల్ అనుసరించిన తప్పుడు విధానాలే జెట్ ఎయిర్‌వేస్ పతనానికి కారణమని నిపుణులు అంటున్నారు. విమానయాన రంగం ఏటా 8.5 శాతం వృద్ధి చెందుతుందని కూడా అంటున్నారు. తక్కువ ధరతో కూడా ఇండిగో వంటి సంస్థలు నిలదొక్కుకుంటున్నాయి. నిజానికి ఈ పరిస్థితుల్లో విమానయానం ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమా? మధ్య తరగతి ప్రయాణించగలదా? ఈ రంగాన్ని కృత్రిమంగా నెట్టుకురాకుండా మార్కెట్ సూత్రాల ప్రకారం నిలబడనీయాలంటే ఎటువంటి నియమ నిబంధనలు పెట్టాలె అనేది ప్రభుత్వం, సంబంధిత వర్గాలు చర్చించాలె. ప్రభుత్వం పాత్ర పరిమితమైనదే అయినప్పటికీ, వివిధరంగాల మనుగడ కోసం క్రియాశీల పాత్ర నిర్వహించవలసి ఉంటుంది. 2006లో ఎయిర్ సహారా సంస్థను స్వాధీనం చేసుకోవడానికి 500 మిలియన్ డాలర్ల మేర భారీ మొత్తాన్ని పెట్టిన నాటినుంచి సంస్థ కష్టాలు మొదలైనయి. ఈలోగా చౌక ఎయిర్‌లైన్స్ రంగంలో దిగడంతో వాటితో పోటీ పడలేకపోయింది. ఒంటెద్దు పోకడలతో గోయల్ ఎవరిమాట వినకపోవడం వల్ల నిర్వహణాపరమైన లోపాలు నెలకొన్నాయి. రూపాయి విలువ తగ్గడం, ఇంధన ధర పెరగ డం వల్ల ఏర్పడిన పరిస్థితులకు తగినట్టుగా సర్దుబాటు చేసుకోలేకపోయింది. సంస్థాగత సర్దుబా ట్లు చేయడానికి బదులు అప్పులు చేస్తూపోయింది. క్రమంగా అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ప్రభుత్వం ఈ సంస్థ మనుగడకు సహకరించింది. అయితే ఈ సహకారాన్ని ఆసరాగా తీసుకొని తన రెక్కలపై ఎగురడానికి ప్రయత్నించలేదు. జెట్ ఎయిర్‌వేస్ పరిస్థితి విషమించిన తర్వాత మెజార్టీ ఈక్విటీ తీసుకున్న బ్యాంకులు అత్యవసర నిధులను మాత్రం ఇవ్వలేదు. ఎవరో ఒక ఇన్వెస్టర్ ముందుకువచ్చే సూచనలు ఉంటే తప్ప బ్యాంకులు కొద్ది మొత్తమైనా పెట్టడానికి ముందుకురావు. సంస్థ పునరుద్ధరణకు కచ్చితమైన సూచనలు కనిపించకపోతే ఎంత పెట్టినా నీళ్లలో పోసినట్టే. ఈ పరిస్థితులలో కేంద్ర ప్రభు త్వం పాత్ర ఏమిటనే ప్రశ్న తలెత్తుతున్నది. ప్రభు త్వం ఆదుకోవాలనగానే, ప్రజల సొమ్ముతో ఆ సంస్థ భారాన్ని మోయాలని కాదు. కానీ జెట్ ఎయిర్‌వేస్ వంటి పెద్ద వ్యాపారసంస్థ పరిస్థితి దిగజారుతున్నదనేది ఎంతోకాలంగా గోడమీద రాసినట్టు కనిపిస్తూనే ఉన్నది. ఒక పెద్ద సంస్థ మునిగిపోతుంటే కాపాడటానికి ప్రయత్నించాల్సింది. 1980-90 దశకాల్లో ఆర్థిక విధానాలలో మార్పులు వచ్చిన తర్వాత ప్రభుత్వానికి పరిశ్రమలను కాపాడవలసిన భారం లేకపోయినా, పారిశ్రామిక రంగాన్ని బలపేతం చేయవలసిన బాధ్యత ఉంటుంది. బ్యాంకుల ద్వారా చొరవ తీసుకోవడం ఒక అంశం. ఇంతకుమించి సంబంధిత వర్గాలతో చర్చించి ఏదో మార్గం అన్వేషించడానికి చురుకైన పాత్ర పోషించవచ్చు. పరిస్థితి ముదిరింద ని తెలువగానే ఏదో ఒక అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. జెట్ ఎయిర్‌వేస్ మాత్రమే కాదు, మొత్తం విమానయానరంగం అంతంతమాత్రంగా నడుస్తున్నది. భారత్‌లో ఎయిర్‌లైన్ వ్యాపారమే గిట్టుబాటు వ్యవహారం కాదనే అభిప్రాయం ఉన్నది. విజయ మాల్యాకు చెందిన కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ 2012లో మూతపడ్డది. దక్కన్, సహారా కూడా కుప్పకూలాయి. స్పైస్ జెట్ అటుఇటు పడి లేచింది.

# అంబేడ్కర్ విగ్రహం కూల్చివేత దేశద్రోహచర్య

## భీమ్‌సేన ఆధ్వర్యంలో ధర్నా




విశాఖపట్నం : హైదరాబాద్‌లోని పంజాగుట్ట వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని కూల్చివేసి డంపింగ్‌యార్డ్‌లో పడవేయడం దుర్మార్గమైన చర్య అని భీమ్‌సేన కన్వీనర్ ఎం.రవిసిద్ధార్థ ధ్వజమెత్తారు. ఈ నెల 13న జరిగిన ఈ ఘటనకు నిరసనగా భీమ్‌సేన ఆధ్వర్యంలో నగరంలోని ఎల్ఐసి అంబేడ్కర్ విగ్రహం వద్ద కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహాన్ని ఈ రకంగా అవమానించడం దేశద్రోహ చర్య అని మండిపడ్డారు. దీనికి కారణమైన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని యథాస్థానంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రెండు రాష్ట్రాలలోనూ అధికార పార్టీలో ఉన్న ఎమ్మెల్యే, ఎంపీలు ఎందుకు దీనిపై నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. పోర్టు ఎస్సీ, ఎస్టీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.చిన్నారావు మాట్లాడుతూ దళిత, బహుజనుల పట్ల కేసీఆర్ ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని అన్నారు. రాజ్యాంగంమీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఈ రకంగా అంబేడ్కర్ జయంతికి ఒక్కరోజు ముందు రాజ్యాంగనిర్మాతను అవమానపరచడం హేయమైన చర్యఅని మండిపడ్డారు. అంబేడ్కర్‌వాది వేమన సువర్ణరాజు మాట్లాడుతూ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ దానా కిషోర్ కూడా దళితుడైనప్పటికీ అంబేడ్కర్ అందించిన రిజర్వేషన్ అందిపుచ్చుకుని ఆస్థాయికి దిగినప్పటికీ ఈ రకంగా అంబేడ్కర్ విగ్రహాన్ని కూల్చివేయించి చెత్తకుప్పలో పడవేయించడం సిగ్గులేదా అని ప్రశ్నించారు. దళిత హక్కుల సమాఖ్య కార్యదర్శి అప్పారావు మాట్లాడుతూ ఈ రకంగా అంబేడ్కర్ విగ్రహాన్ని కూల్చివేసి ముక్కలు చేయటం వెనకాల కేసీఆర్ అగ్రకుల కుట్ర ఉందని ఉద్దేశపూర్వకంగానే ఈ పని జరిగిందని అన్నారు. ఆ ప్రాంతంలో విగ్రహాన్ని ఏర్పాటుకు ఏదైనా ఇబ్బందులుంటే నిర్వాహకులతో చర్చించి ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి తప్ప ఈ దారుణమేంటని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ అప్పారావు, డాక్టర్ సాధన, శేషారావు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనదుర్గమ్మ వారి ఆలయంలో చండీ మరియు ప్రత్యంగరా హోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో క్షేత్ర రక్షకురాలు, వన దేవతగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో ప్రతీ శుక్రవారం జరిపే చండీ హోమాన్ని ఘనంగా నిర్వహించారు.13 అధ్యాయముల చండీ సప్తశతి పారాయణ చేస్తూ హోమాన్ని నిర్వహించారు. ప్రతీ అధ్యాయం చివర వివిధరకముల సుగంధ భరిత పుష్పాలు , వెలగ ,మారేడు, అరటిపండ్లు, మొదలైన వివిధ రకముల పండ్లు అగ్నిహోత్రునికి సమర్పించారు. అనంతరం సుగంధ ద్రవ్య సహిత మహా పూర్ణాహుతి సమర్పించారు.అదేవిధంగా చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గ ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం కూడా నిర్వహించారు.దుష్ట శక్తుల నుండి రక్షించేది శత్రువుల బాధల నుండి రక్షణకొరకు సకల కార్యాలయందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవత హోమాన్ని లోక శ్రేయస్సు కొరకు సర్వజనహితం కొరకు ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేదమంత్రాలను పారాయణ చేస్తూ హోమాన్ని చేశారు.అనంతరం వేద మంత్రోచ్చా రణలు మంగళ వాయిద్యాల నడుమ సుగంధభరిత ద్రవ్యాలకు షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణాహుతి సమర్పించారు.ఈ కార్యక్రమం ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ,పురోహితులు పాలంకి.చిన పట్టాభిరామమూర్తి, కొంపెల్ల నారాయణమూర్తి, చెళ్ళపిళ్ల ప్రసాద్ శర్మ ,వేదపండితులు,తదితరుల వైదిక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎం.వి.సురేష్ బాబు,ఏసి ఈరంకి.జగన్నాధరావు,పాలక మండలి సభ్యులు కొత్తబాబు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని యజ్ఞహోతృనకు ప్రదక్షిణ నమస్కారాలు చేసి హోమ ప్రసాదాన్ని స్వీకరించారు.

# 'డీమోనిటైజేషన్' దేశంలోనే అతిపెద్ద స్కామ్ : సిబాల్



అహ్మదాబాద్: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన అతిపెద్ద కుంభకోణాల్లో పెద్ద నోట్ల రద్దు ఒకటని కాంగ్రెస్ సీనియర్ నేత కపిల్ సిబాల్ ఆరోపించారు. పెద్ద నోట్ల రద్ద తర్వాత చోటుచేసుకున్న పరిణామాలకు సంబంధించిన ఒక వీడియోను శుక్రవారంనాడు ఆయన మీడియా సమావేశంలో ప్రదర్శించారు. రద్దు చేసిన పాత నోట్లకు బదులుగా కొత్త నోట్ల మార్పిడి జరుగుతున్న వ్యవహారానికి సంబంధించిన వీడియా ఇది. పెద్ద నోట్ల రద్దు నిర్ణయం వెనుక కారణాలు వేరే ఉన్నాయని, డబ్బున్న వాళ్ల కోసం తీసుకున్న నిర్ణయం ఇదని, ఇందులో కొందరు రాజకీయ పార్టీలకు చెందిన వాళ్లు కూడా ఉన్నారని సిబాల్ అన్నారు. అహ్మబాద్‌లోని ఓ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టు తీసిన ఈ వీడియోలో కరెన్సీ నోట్లను 15 నుంచి 40 శాతం కమిషన్‌తో మార్పిడి చేస్తున్నట్టు ఉంది. నోట్ల మార్పిడి జరుపుతున్న వ్యక్తి బీజేపీ కార్యకర్త అని సిబాల్ ఆరోపించారు. అయితే భద్రతా కారణాల రీత్యా అతని పేరు వెల్లడించలేనని ఆయన తెలిపారు. నగదు రహిత ఆర్థిక వ్యవస్థను తెస్తామని చెబుతూ వచ్చిన మోదీ ఇప్పుడు ప్రజల చేతిలో డబ్బులు లేకుండా చేశారని సిబాల్ విమర్శించారు.

## సమయం (కవి)

### జీవితం

వర్తమానంలో జీవిస్తూ
భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటూ
ఆశావహ దృక్పథంతో సాగడం ఆవశ్యం
ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు
ప్రణాళికలు, కార్యాచరణ, పట్టుదల,
క్రమశిక్షణ, ముందుచూపు అత్యావశ్యకం
మనోభావాలలో చైతన్యం
ఆలోచనలలో నూతనత్వం
ప్రవర్తనలో దివ్యత్వం
సంబంధిత రీతిలో ఆదర్శవంతమైన
నూతన నిర్ణయాల రూపకల్పన
భిన్నత్వంలో ఏకత్వం
జాతీయ సమగ్రత, సర్వజీవ సమానత్వం
ఉల్లాస, ఆనందభరితమైన జీవితం
అందరి లక్ష్యం, గమ్యం, ఆశయం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : చైత్ర , తిథి : బ. పాడ్యమి మ. 2.21 స్వాతి సా. 5.58 రా.వ. 11.21ల 12.53 వరకు.
శనివారం 20-04-2019

a **మేషం** : విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసు కోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవటానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు.

c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిర చరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది.

d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం.

e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవ హారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి.

f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టు కుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవు తాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది.

g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది.

h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది.

i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకు తనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవు తారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి.

k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

k **మీనం** :దైవ పుణ్య కార్య క్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రితరక్షణ వల్ల లభించినయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.



## మానవాళి పాప పరిహార్ధాం క్రీస్తు సిలువ భారం

### ఘనంగా శుభ శుక్రవారం వేడుకలు



కాకినాడ : మానవాళిని పాప విముక్తులను చేసేందుకు ఏసుక్రీస్తు శిలువ రక్తం చిందించారనిఆర్‌సిఎం చర్చి ఫాదర్ డివి.ప్రసాద్ అన్నారు.శుక్రవారం క్రైస్తవ సోదరులు ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరుపుకున్నారు.క్రైస్తవ సోదరులు చర్చిలకు వెళ్ళి ప్రార్ధనలు చేసారు.ఈ సందర్భంగా జగన్నాధపురం చర్చ్ స్క్వేర్ సెంటర్ అర్ సి యం చర్చి ఫాదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తు వేషధారణతో ఆనాడు ఏసు క్రీస్తును రోమాసైనికులు ఏవిధంగా సిలువ వేసి ,చిత్ర హింసలకు గురిచేసారో అదే విధంగా సిలువను మోస్తూ నగర వీధులలో తిరిగారు . ఈ సిలువ యాగం నగర ప్రజలును విశేషంగా ఆకట్టుకొంది.దారిపోడవునా మహిళలు రోదింస్తూ ఆనాటి ఏసు క్రీస్తు సిలువపై చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



రాయచోటి: ఆసుపత్రులలో సంభవించే అగ్నిప్రమాదాలపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని రాయచోటి అగ్నిమాపక కేంద్రం అధికారి వెంకటయ్య పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అగ్నిప్రమాదాల నివారణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆసుపత్రులలో గాలి, వెలుతురు సమంగా చేరేలా చూడాలన్నారు. ప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్ర మంలో అగ్నిమాపక, ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలి



మధురవాడ : మధురవాడ పరిసర ప్రాంతాలలో గుడ్ ఫ్రైడే సందర్భముగా క్రైస్తవులు చర్చలలో ప్రార్ధనలు చేసారు , లోకరక్షకుడు ఏసు ప్రభు చూపిన మార్గాన్ని ప్రతిఒక్కరు అల్వారుచుకుని సేవాభావంతో మెలగాలని ఇచ్చిన ఆఖరి సందేశంవలన జీవితానికి అర్ధం పరమార్ధం ఉంటుందని లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ పి.ఏసుపాదం బోధించారు, మానవుని పాపపరిహారం కోసమే గుడ్ ఫ్రైడే ని జరుపుకుంటాము అన్నారు ఏసు ప్రభు జ్ఞేపకాలను గుర్తుంచుకోవటం తో పటు ఆయన బోధించిన విషయాలను శుభ శుక్రవారంనాడు స్మరించుకోవడం ఎంతో అవసరం అన్నారు అలాగే సీయెన్ ప్రార్ధన మందిరంలో పాస్టర్ మహేంద్ర ఆధ్వర్యంలో జరిగిన గుడ్ ఫ్రైడే కార్యక్రమంలో

మాట్లాడుతూ రెండు వేల ఏళ్ల క్రిందట ఏసు ప్రభు మరణించారని అదే ముందురోజు రాత్రి ఏసు ప్రభు ప్రియా శిష్యులకు రొట్టెలు ,ద్రాక్షారసంని అందించి తన సందేశాన్ని అందించారుఅని తన రక్తాన్ని మీకోసం అర్పిస్తున్నట్లు శిష్యులకు చెప్పారని తెలిపారు

## వైభవంగా రత్నగిరి రాములోరి చక్రస్నానం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీరామ నవమి కళ్యాణోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు కొండదిగువున పంపాస రోవరం వద్ద చక్రస్నాన కార్యక్రమాన్ని వేదమంత్రోచ్ఛారణలు మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ, సుధీర్ శర్మ , దత్తు శర్మ,పురోహితులు ముత్య. సత్యనారాయణ శర్మ, పాలంకి.చిన పట్టాభిరామమూర్తి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.సాయంత్రం క్షేత్రపాలకుడు శ్రీరామ చంద్రమూర్తి ఆలయంలో నాకబలి,దండి యాడింపు కార్యక్రమాలను స్మార్తాగమోక్తంగా వేద పండితులు అర్చకులు పురోహితులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.వి.సురేష్ బాబు యితర అధికారులు,భక్తులు పాల్గొన్నారు. నేడు శ్రీపుష్పయాగ మహోత్సవంతో రాములవారి కళ్యాణ మహోత్సవాలు ముగియనున్నాయి.

## అనధికారికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు పై కఠిన చర్యలు

### అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్స్ శోభన్‌బాబు, హరిదాసు

విజయనగరం : పట్టణంలో పోస్టర్లు, ఫ్లెక్సీలను అనధికారికంగా ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వాటిని నియంత్రించి పట్టణాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుదామని అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్స్ శోభన్‌బాబు, హరిదాసులు అన్నారు. పట్టణంలో అనధికార ఫ్లెక్సీలు, గోడలపై రాతలు, పోస్టర్లను నిషేదిం చామని శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. గతంలో కౌన్సిల్‌లో చేసిన తీర్మాణం మేరకు పోస్టర్‌రహిత, ఫ్లెక్సీ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. తద్వారా పట్టణ సుందరీకరణ సాధ్యమవు తుందన్నారు. పట్టణంలోని డివైడర్లకు, జంక్షన్‌లోని గోడలకు వివిధ కోచింగ్ సెంటర్లకు చెందినవారు పోస్టర్లు అతికించి కూడళ్లను, వివిధ గోడలను కళావిహీనంగా తయారు చేస్తున్నా రన్నారు. వారందరికీ నోటీసులు పంపించి చర్యలు తీసుకుంటా మన్నారు. ఇకపై జంక్షన్ లలో, డివైడర్లకు, సామాజిక ఆస్తులకు పోస్టర్లు అతికిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటా మన్నారు. అలాగే వివిధ ఉత్సవాలకు, వివిధ సందర్భాల్లో పురపాలక సంఘం అనుమతితో ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను 48 గంటల అనంతరం తొలగించాలని లేనియె డల పురపాలక సంఘం తరపున తొలగించి, ఆ ఖర్చులను వారివద్ద నుండి వసూలు చేస్తామని హెచ్చరించారు.

## కాలువలు జరీమాన: కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



విజయనగరం : పట్టణ పరిధిలో కాలువలపై ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ హెచ్చరించారు. కాలువలపై నిర్మాణాలను తొలగించి, కాలువల్లో పూడికతీత పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దుకాణాలు, ఇళ్లముందు ఇష్టారాజ్యంగా కాలువలపై స్లాబ్‌లు వేసి మూసివేయడం వలన కాలువలను శుభ్రం చేయడానికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. కొద్దిపాటి వర్షానికే వర్షపు నీరు రోడ్లపై నిలిచి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. ఇకపై ప్రతీ వాణిజ్యసముదాయం, నివాస గృహాలు ఎదురుగా కాలువలపై స్లాబ్ వేయాలంటే మున్సిపల్ టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, హెల్త్ విభాగాల నుండి అనుమతి తప్పనిసరి అన్నారు. అనుమతులు లేనియెడల ఆ స్లాబ్‌లను తొలగించి, వారిపై ఎపిఎం యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పట్టణంలో వాణిజ్య ప్రాంతమైన కన్యకాపరమేశ్వరి కోవెల రోడ్డు, ఉల్లివీధి, చిన్నవీధి, పైడితల్లి అమ్మవారి కోవెల నుండి గంటస్తంభం వరకు కాలువలపై వేసిన స్లాబ్‌లను పూడికతీత నిమిత్తం దుకాణదారులే తొలగించాలని సూచించారు. లేనియెడల పురపాలక సంఘం తరపున తొలగిస్తామన్నారు. జరీమానా కూడా వేస్తామన్నారు. ఇకపై పురపాలక హెల్త్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది ప్రతీరోజు పట్టణంలో కాలువలపై నిర్మాణాలను పరిశీలించి, చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసామన్నారు.

## శ్రీక్షేత్రమ్‌లో విజయలక్ష్మీకి ప్రత్యేక పూజలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై యున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం విజయలక్ష్మీకి ప్రత్యేక పూజలు గావించారు. దేవాలయం అర్చకులుచామర్తి నరసింహాచార్యులు(రమేష్) ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ విజయలక్ష్మీదేవికి స్నపనము, పంచామృత అభిషేకాలు, అర్చన గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, ప్రకాష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సిలెండర్లు సీజ్

విజయనగరం : ఇంటికి వినియోగించే గ్యాస్ సిలిండెర్లు వ్యాపార నిమిత్తం వినియోగించుకుంటున్నారనే సమాచారం మేరకు జిల్లాలో భోగాపురం రెవిన్యూ శాఖ, శ్రీకాకుళం రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంటు అధికారులు దాడులు నిర్వహించారు. భోగాపురానికి చెందిన సన్యాసిరావు ఇంటిదగ్గర తనిఖీ చేయగా 2 హెచ్‌పి, 3 ఇండెన్ కంపెనీలకు చెందిన 9,700 రూపాయల విలువగల అయిదు సిలెండర్లు సీజ్ చేశారు. అలాగే వాకచర్ల సత్యనారాయణ దగ్గర 6 ఇండెన్ సిలెండర్లు 9, 410 రూపాయల విలువగలవి సీజ్ చేవారు. ప్రభుత్వ సబ్సిడీ కలిగి ఇంటివినియోగం ఇచ్చిన వాఅటిని వ్యాపారాలకు వినియోగిస్తున్నారని అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో ఎన్ఫోర్స్‌మెంటు అధికారి టి.హరికృష్ణ ఆదేశంతో సిఐ స్వామినాయుడు ఎస్ఐ కిరణ్‌కుమార్ భోగాపురం ఎస్‌డిటిసి విజయ భాస్కర్ పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ జట్ల ఎంపికలు

శ్రీకాకుళం : జిల్లా స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ(ఆర్ట్స్) కళాశాల మైదానంలో ఈ నెల 20న జిల్లా స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ బాలబాలికల జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం కార్యదర్శి మురళీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు నెల్లూరు జిల్లా కావలిలో మే నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

# రబీ ధాన్యానికి మద్దతు ధర

### 275 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

కాకినాడ : జిల్లాలో రైతులు పండించిన రబీ ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకు జిల్లాలో 275 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు.

2018-19 రబీ రైతుల ధాన్యం కొనుగోలు నిమిత్తం జిల్లాలో తొలి ధాన్యం కేంద్రాన్ని శుక్రవారం ఉదయం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున ప్రారంభించారు. కరకుదురు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కరకుదురు ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మల్లికార్జున రైతుల నుద్దేశించి మాట్లాడుతూ 2018-19 రబీ సీజనులో రైతులు పండించిన ధాన్యం ఏ-గ్రేడు రకానికి క్వింటాలుకు రూ.1770-00లు ( 75 కేజీల బస్తాకు రూ. 1327-50లు), సాధారణ రకానికి క్వింటాలుకు రూ.1750-00 (75 కేజీల బస్తాకు 1312-50) చొప్పున ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. గత సంవత్సరం ధర కన్నా ఈ యేటి ధరను రూ.200/- అధికంగా నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులు రబీలో పండించిన ధాన్యానికి ఈ మద్దతు ధర అందించేందుకు 275 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఇందులో వెలుగు సంఘాలు -21, ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాలు -221, డిసిఎంఎస్ -10 కేంద్రాలు ఏర్పాటు చేస్తుండగా, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ నేరుగా 23 కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. జిల్లాలో ఈ రబీలో 13,64,449 మెట్రిక్ టన్నుల పంట దిగుబడి అంచనా కాగా , రైతుల స్వీయ ఆహార అవసరాలు, విత్తన వినియోగం పోనూ 10,59,471 మెట్రిక్ టన్నులు ఏప్రియల్ 3వ వారం నుండి మార్కెట్ కు రానుందన్నారు. ఇందులో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పిపిసిల ద్వారా కొనులు చేయాలని పౌర సరఫరాల కార్పొరేషన్ లక్ష్యంగా చేపట్టిందన్నారు. రైతులు ద్యాన్యాన్ని ఆర బెట్టి నాణ్యత శాతాన్ని పెంచుకునేందుకు వీలుగా ఈ సంవత్సరం ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం తప్పని సరిగా అర ఎకరం స్థలాన్ని చూపించాలని నిర్వాహక ఏజెన్సీలకు నిర్దేశించడం జరిగిందని, అలాగే అకాల వర్షాల వల్ల రైతుల ధాన్యం తడిసిపోకుండా తగిన గిడ్డంగి వసతి ఏర్పాటుకు కూడా పీపిసి నిర్వాహక ఏజెన్సీలు ఒప్పందం కలిగి ఉండాలని సూచించామన్నారు. కొనుగోలు కేంద్రానికి ఒక ఫోన్ కాల్ చేస్తే రైతు కల్లం వద్ద కే తేమ యంత్రం తెచ్చి తేమ శాతం నిర్ణయిస్తారని, అలాగే టాబ్ల ద్వారా రైతుల కల్లాల వద్దే కొనుగోలు చేస్తారని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి కేవలం 3 రోజుల్లోపు నేరుగా రైతు బ్యాంకు ఖాతాకు సొమ్ము జమచేయడం



జరుగుతుందని తెలియజేశారు. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన ధాన్యం ప్రతి బస్తాకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేపట్టామని, రైతులు దళారులు, వడ్డీ వ్యాపారులకు తక్కవ ధరకు తమ ధాన్యం అమ్మి నష్టపోవద్దని ఆయన కోరారు. అనంతరం ఆయన ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతుల సందేహాలు, అపోహలను నివృత్తి చేశారు. పెదపూడి ఎస్ బిఐ శాఖలో రైతులకు పంట రుణాల జారీ, విక్రయించిన ధాన్యానికి జమచేసిన సొమ్ము చెల్లింపులలో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు ఆయన దృష్టికి తేగా, వెంటనే ఆయన ఎల్డియంతో ఫోన్ లో మాట్లాడి రైతులకు సమస్యలేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే గంద్రేడు, పుట్టకొండ, కుమార్రపియం, కైకవోలు మీదుగా కరకుదురు చేరే కాల్వ పూడుకు పోవడం వల్ల శివారున ఉన్న తమకు నీరు సక్రమంగా అందడం లేదను రైతులు ఆయన దృష్టికి తేగా, ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం సంబంధిత శాఖలు ఈ అంశాన్ని చక్కదిద్దేలా చూస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డియం, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఈ.జయరాములు, డిఎస్‌ఓ పి.ప్రసాదరావు, ఎఎస్ఓ పి.సు రేష్, పెదపూడి తహశీల్దారు ముస్తాక్ ఖాదిర్ అహ్మద్, ఉప తహశీల్దారు కె.మొరార్జీ, యంఎస్ఓ వై.విశ్వేశ్వరరావు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, విఆర్ఓలు పాల్గొన్నారు.

# పట్టణంలో 'పానీ' పట్టు యుద్ధం



విజయనగరం: పట్టుదలకు పోతూ పట్టణవాసులను నీటి కష్టాల్లో ముంచుతున్నారు పాలక, ప్రతిపక్ష నేతలు. తప్పు ఎవరు చేసినా తిప్పలు స్థానికులవే అని రుజువైపోయింది. గత నాలుగేళ్ళుగా ఇదే కష్టం..పాలకులదీ ఇదే తీరు. ప్రతిపక్షం అదే విమర్శ. ఏవరూ సమస్య పరిష్కారానికి ముందుకు రారు. కానీ విమర్శలను అధికారుల మీద నెట్టేస్తుంటారు. ఇది విజయనగరం తాగునీటి కష్టానికి నిదర్శనం. నాలుగురోజులకు ఒకసారి వచ్చే కొళాయిలు...మురిపిస్తూ మూడుమిందెలు కూడా నింపకుండా వెక్కిరిస్తుంటే ఆ కాస్త నీటి కోసం మహిళల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. దాంతో ఎవరి పెద్దరికాన్ని వారు ప్రదర్శించేందుకు కుటుంబాలు రోడ్డునపడుతున్నాయి. ఒక వాటర్‌టాంక్ ఎట్టకేలకు ఆ ప్రాంతానికి వచ్చిందంటే చాలు బిందెలతో యుద్ధానకి సిద్ధమౌతున్నారు. తాగునీరు చంపావతి, గోస్తనీ, ముషిడిపల్లి పథకాల ద్వారా నగరానికి అందుతుంది. అలాగే తారకరామతీర్ధసాగర్ ప్రాజక్టు . ఇది ఎన్నాళ్ళైన పూరి అయి చావదని విమర్శిలు ఎదుర్కొంటుంది. తాటిపూడి జలాశయం పేరు చెబితే అది విశాఖ నగరానికి విజయగరం దానం చేసిన హక్కుగా భావిస్తారు.

అక్కడకు నీటి సరఫరా చేస్తారు గానీ, విజయనగరాన్ని విస్మరిస్తారు. ఎంత నీరు అక్కడకు వెళుతుందో తెలియదు కానీ, నగరానికి అదొక పేరు మాత్రం మిగిలింది. సాగునీరు మాట ఇక చెప్పనే అక్కర్లేదు. రైతులు ఉద్మమాల బాట తొక్కి అరెస్టులు అవుతుంటారు. నాయకులు ఖాళీబిందెలతో మహిళలు నిరసన గళం విన్పిస్తుంటు శాశ్వత పరిష్కారం చూపలేని నాయకులు ...అధికారులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. అధికార పార్టీ నాయకులు కూడా నీటి కష్టాలపై నిరసన తెలుపుతుంటే ఇక ఎవరికి చెప్పుకోవాలి. ముషిడిపల్లి నీటిసరఫరాకు డిజైన్ లోపం....తాటిపూడిపై హక్కులు లేవు. ఆయకట్ట రైతులు సాటునీటి కష్టాల నుంచి గట్టెకడానికి కాస్త తొందరపడి జలాశయాల్లో ఉన్న ఊటబావులకు వేసిన పైపులుకూడా లాగేస్తున్నారు. ప్రణాళికబద్ధంగా లేని విజయనగర నీటిసరఫరాపై ఒకవైపు ఆధిపత్యపోరుతో కొందరు...ప్రజలకష్టాలు పేరుచెప్పి పబ్బం గడుపుకున్న వారు కొందరు. ఈ సమస్య వేసవికే పరిమితం కాదు.. మూడు కాలాల్లో వేధిస్తుందని స్థానికులు వాపోతున్నారు.

## గెద్దనపల్లిలో అక్రమ రొయ్యల చెరువుల తవ్వకాలు

### పట్టించుకోని అధికారులు



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో గెద్దనపల్లి గ్రామంలో సుమారు పదిహేను ఎకరాల పంట భూములను అక్రమంగా రొయ్యల చెరువులుగా మార్చుతున్నారు. చెరువులు గా మార్చుతున్నందున గ్రామంలో త్రాగునీరు కలుషితం అవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు గ్రామంలో నీరుకు ఇబ్బంది లేకుండా ఉంది. ఈ చెరువుల కారణంగా కలుషితంగా మారుతుంది. ఈ విషయమై అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు దృష్టికి తీసుకువెళ్ళినప్పటికీ తమకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా యధేచ్ఛగా అక్రమార్కులు తమకు ఎలాంటి అభ్యంతరం లేని విధంగా, అధికారులు తమ చెప్పు చేతుల్లో ఉన్నట్లుగా వ్యవహరించి అక్రమ చెరువులకు శ్రీకారం చుడుతున్నారు. కాట్రేనికోన మండల వ్యాప్తంగ ఇప్పటికే త్రాగునీటి సమస్య అధికంగా ఉంది. అక్రమ చెరువులు కారణంగా అనేక చోట్ల త్రాగునీరు కలుషితంగా మారింది. ఈవిషయమై గతంలో ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చినప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు. ఈ అక్రమ చెరువులు కారణంగా ప్రజలకే కాకుండా చివరకు ఆవుదూడ త్రాగే నీరు కూడా కలుషితంగా మారుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అక్రమంగా త్రవ్విన చెరువుల యజమానులు పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మెట్రోకు బాగా మరిగిన జనం..!

హైదరాబాద్: నగరంలో మెట్రో మెరుపులు మెరిపిస్తోంది. ఏ కారిడార్ చూసినా జన సందోహంతో కిటకిటలాడుతోంది. ముఖ్యంగా అమీర్ పేట-మాదాపూర్ రూట్ లో ప్రయాణీకులతో కిక్కిరిసిపోతోంది. సాఫ్ట్ వేర్ ఉద్యోగుల ప్రయాణం మరింత సులభతరం కావడంతో ఆ రూట్లో మెట్రో బాగా దూసుకెళ్తున్నట్టు తెలుస్తోంది. మెట్రోకు ముందు క్యాబ్ లతో అనేక ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొన్న ఉద్యోగులు మెట్రో అందుబాటులోకి రావడంతో హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మెట్రోకు ఆదరణ..! సగటున 2.3 లక్షల మంది ప్రయాణం..!! ఎండ ప్రభావం కావొచ్చు.. ట్రాఫిక్ చిక్కులు తప్పుతయని కావొచ్చు.. మెట్రోకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. రైళ్లలో రద్దీ ఎక్కువవుతోంది. సగటున రోజూ 2.3 లక్షల మంది మెట్రోలో హాయిగా, హ్యాపీగా రైడ్ చేసేస్తున్నారు. ప్రతి వారం అదనంగా నాలుగు వేల మంది ప్యాసింజర్లు చేరుతున్నారు. ఒక్కరోజులో 2.67లక్షల మంది మెట్రోలో ప్రయాణించారు. ఐపీఎల్ మ్యాచ్ ఉండడం కూడా ప్రయాణికులు పెరగడానికి కారణమైందని తెలుస్తోంది. ఒక్కరోజే 2.6 లక్షల మంది రైడ్..! మెట్రోకి మంచి ఆదరణ..!! దాదాపు 21 వేల మంది ప్రయాణికులు ఐపీఎల్ మ్యాచ్ కోసం ఉప్పల్ వరకు మెట్రోలో వెళ్లా రు. ఐటీ కారిడార్ లో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం 12 కంపెనీలు ఇప్పటికే మెట్రో స్టేషన్ల వరకు ఫ్రీ షటిల్స్ నడుపుతున్నాయి. తాజాగా ఎల్ అండ్ టీ కూడా దుర్గంచెరువు నుంచి షటిల్ బస్సులను ప్రారంభించింది. గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ ఏరియాలో ఉద్యోగుల కోసం ఉచితంగా సేవలు అందిస్తోంది. 15 నిమిషాలకో బస్సు అందుబాటులో ఉంటాయని మెట్రో సంస్థ తెలిపింది. ఐపీఎల్ మ్యాచ్ లు దోహదం..! పెరుగుతున్న రద్దీ..!! ఐపీఎల్ మ్యాచ్ ల కారణంగా మెట్రో వినియోగం పెరిగిందని,ఐటీ ఉద్యోగులకూ మెట్రోనే ప్రధాన రవాణావ్యవస్థగా మారిందని సంస్థ తెలిపింది. అందుకే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని చెప్పింది. మెట్రో ప్రయాణీకులకు మరింత చేరువ అయ్యేందుకు మరిన్ని సేవలను అందించాలని ఎల్అండ్టి మెట్రో నిర్ణయించింది. గమ్యస్థానాలకు చేరవేసేందుకు ఉచిత షెటల్ బస్సు సర్వీసులను



ప్రారంభించనుంది. వేగవంతమైన, భద్రతతో కూడిన ప్రయాణం..! ఆదరిస్తున్న జనం..!! ఫస్ట్ అండ్ లాస్ట్ కనెక్టివిటీలో భాగంగా స్టేషన్ల నుండి ఆఫీసుల వరకు కనెక్టివిటీ సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. తొలి దశలో దుర్గం చెరువు మెట్రో స్టేషన్ నుంచి హైటెక్ సిటీ, గచ్చిబౌలిలోని వివిధ ఐటీ కంపెనీలకు ఈ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం మెట్రో రైలులో ప్రతినిత్యం రెండున్నర లక్షలకు పైగా ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారు. ముమ్ముందు మరింత మంది ప్రయాణించే అవకాశం ఉండడంతో వారికి మరింత చేరువ కావాలనేది సంస్థ ఆశయంగా కన్పిస్తున్నది.

# సుప్రీం చెప్పినా టిక్ టాక్ భూతం పోలే!..

## 12 కోట్ల ఫోన్లలో ఇంకా టిక్కు టక్కుమంటూనే ఉంది..! మరెలా?

యూత్‌ను ఈ మధ్యకాలంలో విపరీతంగా అట్రాక్ట్ చేసిన సోషల్ నెట్ వర్కింగ్ యాప్ టిక్ టాక్. ఈ యాప్ దుర్వినియోగం అవుతోందంటూ విమర్శలు వెల్లువెత్తడంతో కోర్టులు సైతం ఈ అంశంపై స్పందించాయి. తాజాగా సుప్రీంకోర్టు గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి టిక్ టాక్‌ను తొలగించాలని ఆదేశించింది. అయితే కోర్టు నిర్ణయంతో టిక్ టాక్ భూతం పూర్తిగా వదిలిందనుకుంటే పొరపాటే.



టిక్ టాక్ వల్ల అశ్లీలత పెరిగిపోయిందని, విద్వేషాలు రెచ్చగొట్టేలా వీడియోలు ఉంటున్నాయని మద్రాస్ హైకోర్టు దానిపై నిషేధం విధించింది. దేశవ్యాప్తంగా ఈ యాప్‌ను నిషేధించాలని కేంద్రాన్ని కోరింది. సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు కావడంతో దానిపై విచారణ జరిపిన న్యాయస్థానం మంగళవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గూగుల్, యాపిల్ కంపెనీలు తమ స్టోర్ నుంచి టిక్ టాక్ యాప్‌ను రిమూవ్ చేయాలని ఆదేశించింది. దీంతో గూగుల్, యాపిల్ కంపెనీలు కోర్టు ఉత్తర్వులను పాటిస్తూ వాటిని తొలగించాయి. దీంతో ఇకపై కొత్త యూజర్లు టిక్ టాక్‌ను డౌన్ లోడ్ చేసుకునే అవకాశం లేకుండా పోయింది. 12కోట్ల యూజర్లు గూగుల్, యాపిల్ స్టోర్లలో అందుబాటులో లేకపోయినా టిక్ టాక్ భూతం ఇప్పటికీ 12కోట్ల స్మార్ట్ ఫోన్లలో భద్రంగా ఉంది. తమకు భారత్‌లో 120 మిలియన్‌ల యూజర్లు ఉన్నట్లు టిక్ టాక్‌ను రూపొందించిన బైటెడెన్స్ టెక్నాలజీ ప్రకటించింది. సుప్రీం ఆదేశాల మేరకు టిక్ టాక్ ప్రస్తుతం యాప్ స్టోర్‌లో అందుబాటులో లేకపోయినా ఇప్పటికే డౌన్‌లోడ్ చేసుకున్న యూజర్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా యాప్‌ను వాడుకోవచ్చు. అంతేకాక ఏపీకే ఫైల్ రూపంలో షేర్ ఇట్ తదితర యాప్‌ల ద్వారా వాటిని షేర్ చేసుకునే అవాకాశముంది. మరి అలాంటప్పుడు స్టోర్ నుంచి తొలగించినంత మాత్రన కలిగే ప్రయోజనం ఏమీలేదన్నది నిపుణుల అభిప్రాయం. యూజర్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు సుప్రీం ఆదేశాలపై బైటెడెన్స్ కంపెనీ స్పందించింది. భారత్‌లో ప్రస్తుతం ఉన్న 12 కోట్ల టిక్ టాక్ యూజర్లుకు సేవలు కొనసాగిస్తామని చెప్పింది. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పింది. యాప్ టర్మ్స్ అండ్ కమ్యూనిటీ గైడ్ లైన్స్ ఫాలో అవ్వని 60 లక్షల వీడియోలను ఇప్పటి వరకు తొలగించినట్లు బైటెడెన్స్ స్పష్టం చేసింది.



# అంగరంగ వైభవంగా హనుమాన్ శోభయాత్ర ప్రారంభం

హైద్రబాద్ లో హనుమాన్ శోభాయాత్ర గౌలి గూడ రామాలయం నుండి హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. కాగ గౌలిగూడ నుండి ప్రారంభమైన యాత్ర తాడ్‌బండ్ లోని అంజనేయ స్వామి దేవాలయం వరకు సుమారు 12 కి.మీ మేర కొనసాగనుంది. గౌలినుండి కోఠీ, ఆశోక్‌నగర్ , కవాడీగూడ ల ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ మీదుగా తాడ్‌బండ్ వరకు శోభాయాత్ర చేరుకోనుంది. ఈనేపథ్యంలోనే యాత్ర రాత్రి 8గంటల వరకు పూర్తవుతుందని పోలీసులు అంచనావేస్తున్నారు. యాత్రలో భాగంగా పోలీసులు ఎక్కడా ఎలాంటీ సంఘటనలు జరగకుండా



భారీబందోబస్తు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా నేడు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే శుక్రవారంతోపాటు గుడ్ ఫ్రైడే కూడ కావడంతో 450 సీసీ కేమేరాలతో కంట్రోల్ రూంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు.

మరోవైపు కేంద్రపారమిలటరీ దళాలు,ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ లతో పాటు స్థానిక పోలీసులు రంగంలోకి దిగారు.ఇక శోభాయాత్ర జరుగుతున్న మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు కూడ విధించారు.ఇందులో భాగంగానే పుత్లిభౌలి, చాదర్‌ఘాట్, నారాయణగూడ , ఆర్టీసీ క్రాస్‌రోడ్ మార్గల్లో వచ్చే వాహానాలు ఇతర మార్గాల్లో వెళ్లాలని సూచించారు.

# గీతా ఛలో గీతాలు



గణేష్, రష్మిక మందన్న జంటగా నటించిన కన్నడ చిత్రం చమక్. సుని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గీతా ఛలో పేరుతో శ్రీరాజేశ్వరి ఫిల్మ్స్ పతాకంపై మామిడాల శ్రీనివాస్, దుగ్గివలస శ్రీనివాస్ తెలుగులో అందిస్తున్నారు. ఈ నెల 26న విడుదల కానున్న ఈ చిత్ర ఆడియోను నిర్మాత సి.కల్యాణ్ బుధవారం రాత్రి హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా రిచ్‌గా వున్నట్టు తెలుస్తోంది. కన్నడలో కంటే ఇక్కడ ఇంకా పెద్ద విజయాన్ని సాధించాలి అన్నారు. దుగ్గివలస శ్రీనివాస్ మాట్లాడుతూ ముందు ఈ చిత్రాన్ని రీమేక్ చేయాలనుకున్నాం. అయితే ఇప్పుడు రష్మిక స్టార్ హీరోయిన్ కావడంతో ఆమె ఈ చిత్రంలో నటించదని భావించి తెలుగులో అనువదిస్తున్నాం. సినిమాలో యువతను ఆకట్టుకునే అంశాలన్నీ వున్నాయి. సినిమా తెలుగు ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాస్, ఆర్పీ పట్నాయక్, వీఎన్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ అలకనంద?



అల్లు అర్జున్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. హారిక అండ్ హాసిని క్రియేషన్స్, గీతాఆర్ట్స్ పతాకంపై ఎస్. రాధాక ృష్ణ, అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజా హెగ్డే కథానాయిక. అల్లు అర్జున్ నటిస్తున్న 19వ చిత్రమిది. ఇటీవలే లాంఛనంగా పూజాకార్యక్రమాలు జరుపుకున్న ఈ చిత్రానికి అలకనంద అనే పేరును చిత్ర బ ృందం పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దర్శకుడు త్రివిక్రమ్ అ సెంటిమెట్ ప్రకారం ఈ టైటిల్‌ని ఖరారు చేసే ఆలోచనలో చిత్ర బ ృందం వున్నట్లు సమాచారం. గతంలో త్రివిక్రమ్ దర్శకత్వంలో అతడు, అత్తారింటికి దారేది, అజ్ఞాతవాసి, అఆ, అరవింద సమేత వంటి చిత్రాల టైటిల్స్ అ అక్షరంతో మొదలైన విషయం తెలిసిందే. సరికొత్త నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ ఈ నెల 24 నుంచి మొదలుకానుంది.

# చిత్రభాను

## జెర్సీ రివ్యూ



'నేచురల్ స్టార్' నాని ఎంచుకునే కథలో ఏదో మ్యాజిక్ ఉంటుంది. ఒకటి, రెండు సినిమాలు తప్ప దాదాపుగా నాని కెరీర్‌లో నటించిన చిత్రాలన్నీ మంచి విజయం అందుకున్నవే. గతేడాది 'దేవదాస్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నాని ఇప్పుడు 'జెర్సీ'లో నటించారు. ఆయన క్రికెటర్ పాత్రలో నటించడం, 1980ల కాలం నాటి నేపథ్యం కావడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన ఈరోజు విడుదలైన 'జెర్సీ' చిత్రం ప్రేక్షకులను ఏ మేర ఆకట్టుకుందో చూద్దాం.

కథేంటంటే: అర్జున్(నాని) ఓ క్రికెటర్.. సారా(శ్రద్ధా శ్రీనాథ్)ని ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. ఎంత బాగా ఆడినా జాతీయ జట్టులో స్థానం రాకపోవడంతో 26 ఏళ్ల వయసులోనే క్రికెట్కి దూరం అవుతాడు. స్పోర్ట్స్ కోటాలో వచ్చిన జాబ్ కూడా పోతుంది. మరోపక్క సారా జాబ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. వీరిద్దరికీ ఓ కొడుకు(నాని) పుడతాడు. నాని తన పుట్టిన రోజున అర్జున్‌ను జెర్సీ గిఫ్ట్‌గా అడుగుతాడు. ఐదొందల రూపాయల జెర్సీని కొనేందుకు అర్జున్ చేయని ప్రయత్నమంటూ ఉండదు. ఇదే సమయంలో అర్జున్‌కు.. సారాకు మధ్య చిన్న చిన్న గొడవలు అవుతాయి. తన కొడుకు అడిగిన జెర్సీ కొనిపెట్టలేకపోయానన్న కసితో చివరికి తాను వదిలేసిన క్రికెట్‌ను మళ్లీ మొదలెడతాడు. 36 ఏళ్ల వయసులో మళ్లీ జాతీయ క్రికెట్ జట్టులో స్థానం కోసం రంగంలోకి దిగుతాడు. మరి అర్జున్ ప్రయత్నం సఫలమైందా... తన కొడుకు నాని ఆనందం కోసం అర్జున్ ఏం చేశాడు అన్నదే కథ!

ఎలా ఉందంటే: క్రికెట్‌లోనూ, జీవితంలోనూ ఫెయిల్ అయిన అర్జున్ అనే యువకుడి కథ ఇది. తన కొడుకు నాని కోసం అపజయాలను, అడ్డంకులను దాటుకుని, గెలవడానికి ప్రయత్నం మొదలు పెడతాడు అర్జున్. ఆ ప్రయత్నంలో రెండున్నర గంటల పాటు మనల్ని భావోద్వేగాల నావలో తీసుకెళ్తాడు. అర్జున్ అనే పాత్ర చుట్టూ 'జెర్సీ' కథ నడుస్తుంది. అతని ఎమోషన్స్, అతని కుటుంబం అతనికి ఇష్టమైన క్రికెట్ ఇవే కథలో కీలకంగా కనిపిస్తాయి. సాధారణంగా నాని సినిమా అంటే వినోదం.. ఎనర్జిటిక్ సన్నివేశాలు అనుకుంటారు. ఇప్పటివరకూ నాని ఇలాంటి సినిమాలే చేశారు. అయితే, ఆయన ఎమోషన్‌ను ఎంత బాగా పండించగలరో చూపించిన సినిమా ఇది. క్రికెట్ అనే ఆటకు, తండ్రీ కొడుకుల సెంటిమెంట్ జోడించి తెరకెక్కించిన చిత్రమిది. ప్రతి సినిమాలోనూ సినిమాటిక్ లిబర్టీస్ ఉంటాయి. ఉన్న దాన్ని మరింత గ్లామర్‌గా చూపించడానికి ప్రయత్నిస్తారు. కానీ, గౌతమ్ తిన్ననూరి మాత్రం ఉన్నది ఉన్నట్టుగా చూపించే ప్రయత్నం చేశాడు. జీవితంలో తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించలేక, సంపాదనకు కూడా నోచుకోలేని ఓ క్రీడాకారుడి భావోద్వేగాలు ఎలా ఉంటాయో మనసుకు హత్తుకునేలా చూపించాడు. కేవలం రూ.500 పెట్టి జెర్సీ కొనిపెట్టడానికి ఓ తండ్రి పడే ఆవేదన, ప్రయత్నం తొలి భాగంలో కనిపిస్తాయి.



తన తనయుడి ముందు హీరోలా మిగిలిపోవడానికి తన ప్రాణాలను సైతం లెక్క చేయని ఓ తండ్రి కథ ద్వితీయార్థంలో కనిపిస్తుంది. విరామం తర్వాత కథ పూర్తిగా క్రికెట్ నేపథ్యంలో సాగుతుంది. పదేళ్ల క్రితం అర్జున్ ఏమైతే కోల్పోయాడో అవన్నీ అందుకునే దిశగా ప్రయత్నం మొదలు పెడతాడు. జాతీయ జట్టులో స్థానం కోసం అర్జున్ ఎంత కష్టపడతాడో తెరపై చూపించాడు. దాదాపు ప్రతి క్రీడా నేపథ్యం ఉన్న సినిమా సాగినట్టుగానే 'జెర్సీ' కూడా సాగుతుంది. ఒక ఓడిపోయిన వ్యక్తి గెలిస్తే, ఎలా ఉంటుందో ఈ కథ కూడా అలానే ఉంటుంది. అయితే, తండ్రీ కొడుకుల సెంటిమెంట్, పతాక సన్నివేశాలు ఇందులో అదనంగా కనిపిస్తాయి. క్లైమాక్స్ కంటతడి పెట్టిస్తుంది. ఆ ముగింపు చూసిన తర్వాత గుండె బరువెక్కిన ఫీలింగ్ కలుగుతుంది. దర్శకుడు తను చెప్పాల్సిన పాయింట్ ఎక్కడా మిస్ కాకుండా, సైడ్ ట్రాక్‌లను నమ్ముకోకుండా, నిజాయతీగా చెప్పే ప్రయత్నం చేశాడు. ఇటీవల కాలంలో రెండున్నర గంటల పాటు ఒకే ఎమోషన్ చుట్టూ నడిచే సినిమా 'జెర్సీ'నే అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.







# వెస్టన్ డ్యాన్స్‌లో బాలలకు శిక్షణ

విశాఖ సిటీః 26 నంచి ఎస్ డాన్స్‌లో-క్షణ స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్, విశాఖపట్నం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ నుంచి వారం రోజులు పాటు వెస్టన్ డాన్స్‌లో బాలలకు శిక్షణ ఇవ్వనున్నట్టు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్ డైరెక్టర్ ఆర్. జానకి పేర్కొన్నారు. సీతమ్మధారలో ఉదయం 10 గంటల నుంచి రెండు గంటలపాటు ఇందు ఫైవ్స్టార్ డాన్స్ ఇనిస్టిట్యూటకు చెందిన పల్లా శివకుమార్ సారథ్యంలో 10 నుంచి 16 ఏళ్ళలోపు బాలలకు శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. శిక్షణలో పాల్గొన్న బాలలకు మే రెండవ తేదీన జరిగే కార్యక్రమంలో ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు.

ఒడిస్సీలో రెండు రోజుల ప్రత్యేక శిక్షణ, అదే విధంగా మే రెండవ తేది ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఒడిస్సీ శాస్త్రీయ నృత్యంలో ప్రత్యేక శిక్షణ తరగుతులను నిర్వహిస్తున్నామన్నారు. భువనేశ్వర్ (ఒడిస్సా)కు చెందిన నాట్యాచార్యులు దశమంత మహరాణా ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగుతులు జరుగుతాయన్నారు. 10 నుంచి 16 ఏళ్ళ వయస్సు, ఏదైనా శాస్త్రీయ నృత్యంలో ప్రవేశం గలవారే ఈ ఒడిస్సీ శిక్షణా తరగుతలకు అర్హులన్నారు. ఈ శిక్షణలో బాలలు రెండు ఒడిస్సీ నృత్యాలను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. పాల్గొన్న బాలలకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఒడిస్సీ నృత్య శిక్షణకు హాజరయ్యే బాలలకు మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయనున్నామన్నారు. ఆసక్తిగల బాలలు ఈ నెల 25వ తేదీ లోపు 8522990123 ఫోన్ నెంబర్‌లో సంప్రదించి తప్పక రిజిస్ట్రేషన్ ముందుగా చెయించుకోవాలని జానకి పేర్కొన్నారు.

## ఇవే నాకు చివరి ఎన్నికలు..ఆశీర్వదించండి

### ప్రచారసభలో ములాయం భావోద్వేగం



మెయిన్‌పురి: సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో ఉద్వేగానికి లోనయ్యారు. తన కుమారుడు, మాజీ సీఎం అఖిలేశ్, బీఎస్పీ అధినేత్రి మాయావతితో కలిసి ములాయం ప్రచారసభకు హాజరైన విషయం తెలిసిందే. ఈసభతో పాతికేళ్ల వైరాన్ని పక్కనపెట్టి ములాయం, మాయావతి వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా ములాయం మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా నాకు మెయిన్‌పురి ప్రజలతో అనుబంధం ఏర్పడింది. ఇక్కడి ప్రజలను నా వాళ్లయిపోయారు. ఇవే నా చివరి ఎన్నికలు అని చెప్పడానికి మాటలు రావడం లేదు. ఈ ఎన్నికల్లో నన్ను మీరు ఆశీర్వదిస్తారని నమ్ముతున్నాను. 2014 ఎన్నికల్లో కంటే నాకు మంచి మెజార్టీ వస్తుందని ఆశిస్తున్నాను. యువత కూడా నా వెంటే ఉంటారనుకుంటున్నాను అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

నన్ను మీరు భారీ మెజార్టీతో గెలిపిస్తారు కదా! అని ములాయం అడగ్గా అక్కడున్న ప్రజలందరూ అవును..ములాయం ఈ నేల తల్లి బిడ్డ అంటూ నినాదాలు చేశారు. ఆయన ప్రసంగంలో ఎక్కువ భాగం మహిళల భద్రత గురించే మాట్లాడటంతో అక్కడనున్న మహిళలందరూ ములాయంను ప్రశంసలతో ముంచెత్తారు. మెయిన్‌పురి నుంచి ములాయం నాలుగు సార్లు గెలుపొందారు. దీంతో అక్కడి ప్రజలతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడింది.

## నగరంలో ఘనంగా

# వైఎస్ విజయమ్మ జన్మదిన వేడుకలు



విశాఖ సిటీః వైఎస్సార్‌సీపీ గౌరవాధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ జన్మదిన వేడుకలను శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. విశాఖ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కొయ్యా ప్రసాద్ రెడ్డి, రొంగలి జగన్నాథం, పీలా ఉమారాణి, గరికిన గౌరీ, పీలా వెంకటలక్ష్మీ, మాజీ కార్పొరేటర్లు రమణి, మొల్లి అప్పారావు, హేమలతతో పాటు పెద్ద ఎత్తున వైఎస్సార్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి తన నివాసంలో విజయమ్మ పుట్టిన రోజు వేడుకులను ఘనంగా జరిపారు. కేకు కట్ చేసిన అనంతరం 500 మందికి చీరలు పంపిణీ చేశారు.

గుంటూరు జిల్లా మంగళగిరిలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే కేక్‌ను కట్ చేశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో డాక్టర్ వైఎస్ విజయమ్మ సేవా సమితి అధ్యక్షుడు సంపత్ కుమార్ విజయమ్మ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నేతలు రమేష్ రెడ్డి, పైలా నరహింహయ్యలు హాజరయ్యారు.

ఒంగోలు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంగడ సుజాత ఆధ్వర్యంలో వైఎస్ విజయమ్మ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యకర్తలు కేక్ కోసి విజయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# విశాఖలో విష సంస్కృతికి బీజం వేస్తున్న టీడీపీ

- రేవ్ పార్టీ పేరుతో డ్రగ్ సిటీగా మార్చేస్తున్నారు
- యువతను పెడదారి పట్టిస్తున్నారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించాలి
- వైసీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి



విశాఖపట్నం: ప్రశాంతమైన విశాఖ నగరంలో ఈవెంట్ల పేరుతో టీడీపీ నేతు రేవ్ పార్టీ నిర్వహిస్తూ విశాఖలో విష సంస్కృతికి బీజం వేస్తున్నారని వైయస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి ఆరోపించారు. మద్దిలపాలెంలో పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ నేతలు కాసులకు కక్కుర్తి పడి యువతను పెడదారి పట్టిస్తున్నారన్నారు. తాము గతంలో ఏదె%తే ఆందోళన చెందామో అదే జరిగిందన్నారు. ఎన్నికు ముగిసిన మరుసటి రోజునే రేవ్ పార్టీకు తెరతీశారన్నారు. విశాఖ డ్రగ్స్ సంస్కృతి వ్యాప్తి చెందడం వెనుక ఇద్దరు టీడీపీ మంత్రుల, ఎమ్మెల్యేల హస్తం ఉందన్నారు. టీడీపీ నాయకుడు కాశీ విశ్వనాథ్ రాజుకు చెందిన విశ్వనాథ్ బీచ్ ఫ్రంట్ ప్రైవేటు లిమిటెడ్‌లో ఆయన కుమారుడు ఆధ్వర్యంలో రేవ్ పార్టీని నిర్వహించారన్నారు. విశ్వనాథ్ బీచ్ ఫ్రంట్ ప్రైవేటు లిమిటెడ్‌కు అడ్డగోలుగా అనుమతులు మంజూరు చేశారని, కారు చౌకగా స్థలాన్ని లీజుకిచ్చారన్నారు. అంతేకాకుండా రెండు కోట్ల రూపాయ వ్యయంతో రోడ్డుని కూడా వేశారన్నారు. దీని వెనుక టీడీపీ మంత్రి హస్తం ఉందన్నారు. విశాఖ పేరుప్రఖ్యాతలకి భంగం కలిగించేలా రేవ్ పార్టీలు జరిగితే ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం ఇంతవరకు స్పందించకపోవడం శోచనీయమన్నారు. విశాఖలో టీడీపీ పెద్దలు చేసిన నిర్వాకాన్ని ఖండిరచి, ఇప్పటికైనా తగు చర్యళు తీసుకోవాలన్నారు.

ఎన్నిక ముందు నుంచే చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని కొయ్య అన్నారు. ఎన్నిల సంఘంపై బెదిరింపుకు ప్పాడిన బాబు.. అవేవీ ఫలితం ఇవ్వకపోవడంతో ఎన్నిక అనంతరం ఈవీఎం పనితీరుపై విమర్శలు చేస్తూ ప్రజలకు ఈసీపై తప్పుడు సంకేతాలు పంపించే ప్రయత్నం చేశారన్నారు. ఎన్నికలు ముగిసిన తరువాత పూటకోమాట మాట్లాడుతూ ఈవీఎంపై అభాండాలు వేసేందుకు చంద్రబాబు చేసిన ప్రయత్నం పూర్తిగా బెడిసి కొట్టిందన్నారు. కేఏ పాల్‌కి చంద్రబాబుకి తేడా లేకుండా పోయిందని ఎద్దేవాచేశారు. ఇద్దరూ నారా పాల్‌గా రూపాంతరం చెంది రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. జగన్‌పై ఎన్ని కేసులు పెట్టినా మొక్కవోని ధె%ర్యంతో ముదుకు సాగి ప్రజాభిమానం చూరగొన్నారన్నారు. రాష్ట్ర ప్రజంతా జగన్‌కు అండగా నిలిచారన్నారు. భారీ మెజార్టీతో వైసీపీ విజయం సాధించడం ఖాయమని, జగన్ ముఖ్యమంత్రి అవ్వడం తథ్యమని కొయ్య జోస్యం చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం,రవిరెడి,సతీష్ వర్మ ,ఇందిర పీలా ఉమారాణి ,మొల్లి అప్పారావు కలిదిండి బద్రీనాథ్, పీలా వెంకటలక్ష్మి , బోను శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ జీవితం మానవాళికి సందేశం




నగర వ్యాప్తంగా శుక్రవారం గుడ్‌ఫ్రైడ్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జ్ఞానపురంలో నిర్వహించిన శిలువ యాత్రకు క్రైస్తవులు పోటెత్తారు. వేల సంఖ్యలో భక్తులు శిలువతో ఊరేగింపుగా చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఏసుక్రీస్తును శిలువ వేసేందుకు తీసుకెళ్తున్న ఘట్టాలతో పాదయాత్రలు నిర్వహించారు.





పిఎల్ఎ ( నౌకాదళం ) 70వ వార్షికోత్సవంలో భాగంగా చైనాలో నిర్వహించబడుతున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ కోల్‌కతా మరియు ఐఎన్ఎస్ శక్తి పాల్గొననున్నాయి. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో దేశాల మధ్య స్నేహభావం, ఎయిర్‌క్రాఫ్ట్ మరియు సబ్‌మెరైన్లకు ప్రోత్సహించేందుకు పలు దేశాలు కలిసి నిర్వహిస్తాయి. 26న నేవెల్ పెరేడ్‌లో పాల్గొని ఈ నెల 23న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమక్షంలో ఈ రివ్యూ నిర్వహించనున్నారు.



# బీచ్‌లో లీజు స్థలానికి రోడ్డు నిర్మాణమే నిదర్శనం

- అవసరం లేకున్నా... కొండను తొలిచి హడావుడిగా నిర్మాణం
- గత ఏడాది ఫిబ్రవరి 4న శంకుస్థాపన చేసిన మంత్రి గంటా శ్రీనివాసరావు

సాగర్ నగర్ : నగరంలో సంచలనం సృష్టిస్తున్న రేవ్ పార్టీ సంస్కృతికి ఎప్పటి నుంచో బీజం పడిందనే అనుమానాలు బలపడుతున్నాయి. రేవ్ పార్టీలు ఏర్పాటు చేయడానికి ముందుగానే ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందించారనే వాదన వినిపిస్తోంది. రేవ్ పార్టీ నిర్వహించిన స్థలానికి రూ.2 కోట్లుతో రోడ్డు నిర్మించడమే దీనికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. రుషికొండ దరి గీతం వర్సిటీ ముందు గాయత్రి కాలేజీ ఎదురుగా బీచ్‌లో సీఆర్‌జెడ్‌లో నాలుగు ఎకరాల స్థలాన్ని ఏపీ టూరిజం శాఖ అధికారులు మంత్రి గంటా శ్రీనవాసరావు సన్నిహితుడి కుమారుడు నరేంద్రకుమార్‌కు 15 సంవత్సరాలపాటు లీజుకు ఇచ్చేశారు.సీఆర్‌జెడ్ పరిధిలో ఉన్న స్థలాలు లీజుకు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమైనా మంత్రి ఒత్తిడితో అధికారుల తలొగ్గారు. అంతటితో ఆగకుండా ఆ స్థలానికి రోడ్డు నిర్మించేశారు. ఇప్పుడు అక్కడ యువతను మత్తులో ముంచేస్తున్న రేవ్ పార్టీలు జరిగిపోతున్నాయి. ఈ నెల 13న రాత్రి జరిగిన రేవ్‌పార్టీ నగరంలో సంచలనం సృష్టిస్తోంది. పోలీసులకు సవాల్ విసురుతోంది.

### అవసరం లేకపోయినా రోడ్డు నిర్మాణం

సాధారణంగా గాయత్రి కాలేజీ ఎదురుగా బీచ్‌లోకి రోడ్డు అవసరం లేదు. రుషికొండ బీచ్‌లోకి సందర్శకులు వెళ్లడానికి గీతం గేటు దాటిన తర్వాత ప్రత్యేకంగా రోడ్డు నిర్మించారు. ఇరుకుగా ఉన్న ఈ రోడ్డును రెండేళ్ల క్రితం విస్తరించి సందర్శకులు బీచ్‌లోకి వాహనాలతో చేరడానికి అనుకూలంగా నిర్మించారు. ఈ రోడ్డు ఉంటుండగా రేవ్ పార్టీ కోసం లీజుకు తీసుకొన్న నిర్వాహకుడి స్థలానికి ప్రత్యేకంగా ఏపీ టూరిజం శాఖ రోడ్డు నిర్మించేసింది. దీనికి కోసం రూ.2 కోట్లు కేటాయించింది. గత ఏడాది ఫిబ్రవరి 4న ఈ రోడ్డు నిర్మాణం కోసం మంత్రి గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. కొండను తవ్వేసి ఈ స్థలం వరకు రోడ్డు నిర్మించారు. వాస్తవానికి లీజుకు తీసుకొన్న స్థలానికి ఎటువైపు నుంచి చూసినా రహదారి లేకపోవడం విశేషం. ఓ పక్క 'బే పార్కుకు చెందిన స్థలం' అడ్డంగా ఉండగా మరో పక్క రుషికొండ బీచ్, అక్కడి పురాతన శివాలయం అడ్డంగా ఉన్నాయి. దీంతో ఈ స్థలానికి రహదారి నిర్మించాలనే ఆలోచనతో గాయత్రి కాలేజీ ఎదురుగా కొండ అంచును తవ్వేసి అవసరం లేకపోయినా రోడ్డు నిర్మించేసి అప్పగించేశారు.

### శివాలయం స్థలంలో రోడ్డు

బీచ్ రోడ్డులో గాయత్రి కాలేజీ ఎదురు కొండ అంచు నుంచి రోడ్డు నిర్మించారు. ఈ రోడ్డు లీజుకు తీసుకొన్న స్థలం వరకు నిర్మించి ఆపేస్తే ప్రజలకు అనుమానం వస్తుందనే ఆలోచనలతో అధికారులు ఆ రోడ్డును మరింత ముందుకు పొడిగించి అటువైపు రుషికొండ బీచ్ వరకు ఉన్న రోడ్డుకు కలిపారు. ఈ మధ్యలో పురాతనమైన సప్తరుషులు నిర్మించారని చెప్పుకొనే శివాలయానికి చెందిన స్థలం మధ్యగా దీన్ని నిర్మించేశారు. ఈ స్థలం మధ్య నుంచి రోడ్డు నిర్మించ వద్దంటూ శివాలయం నిర్వాహకులు అడ్డుకొన్నా అధికారులు పట్టించుకోలేదు. రేవ్ పార్టీ నిర్వాహకుడు స్థలం వరకు తారు రోడ్డు నిర్మించి అక్కడి నుంచి మట్టిపోసి వదిలేయడం మరో విశేషం. ప్రజలను నమ్మించడానికని శివాలయం స్థలం మధ్య నుంచి ఆగమేఘాలపై రోడ్డు పనులు చేపట్టి మట్టిపోసి వదిలేశారు. ఇలాంటి ఇన్ని చర్యలు కారణంగా రేవ్‌పార్టీ నిర్వాహకులకు పెద్దల అండ పుష్కలంగా ఉన్నట్లు స్పష్టమవుతోందని, ఇదంతా పక్కా ప్రణాళిక ప్రకారం సాగిన వ్యవహారమేనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### ఇసుక దిబ్బలను కప్పేస్తూ...

బీచ్‌లో సీఆర్‌జెడ్ పరిధిలో ఉన్న స్థలాన్ని ఏపీ టూరిజం లీజుకు ఇచ్చేసింది. ఇక్కడ అంతా ఇసుకు దిబ్బలే ఉన్నాయి. షెడ్‌లు వేయడానికి ఇసుకపై వీలు పడకపోవడంతో నిర్వాహకులు ప్రత్యామ్నాయం ఆలోచించారు. నేరుగా ఇక్కడి ఇసుక దిబ్బలను మట్టితో కప్పేస్తున్నారు. బీచ్‌లో ఇసుక కనిపించకుండా మట్టిపోసి షెడ్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ ఐదు షెడ్‌లు నిర్మించేశారు. ఈ షెడ్‌లలోనే ఈ నెల 13న అర్ధరాత్రి సమయంలో పెద్ద స్పీకర్లు పెట్టి రేవ్ పార్టీ నిర్వహించారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com